
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 10, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు



## అభివృద్ధే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలి : మున్సిపల్ ప్రత్యేక అధికారిణి హేమలత

2వ పేజీలో..

# రిటైర్‌మెంట్ బెనిఫిట్స్.. ఎప్పుడో..?

**పదవీ విరమణ పొందిన ఐసిడిఎస్ సిబ్బందికి తప్పని తిప్పలు**

**ఏడాదిగా ఎదురు చూపులే**

**సమస్య పరిష్కరించాలని ప్రజావాణిలో విన్నపాలు**

**భువనగిరి, ప్రభాతవార్త**

ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ (ఐసిడిఎస్) విభాగంలో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులు తమ హక్కులకు నోచుకోలేక తీవ్ర ఆవేదన చెందుతున్నారు. పదవీ విరమణ చేసి ఏడాది గడిచినా, వారికి రావలసిన బెనిఫిట్స్ చెల్లింపులు ఇంకా అందకపోవడం వల్ల వారు ఆర్థికంగా కష్టాల్లో కూరుకుపోయారు.65 సంవత్సరాలు పూర్తి చేసుకున్నా టీచర్లు, హెల్పర్లను విధుల నుంచి రాష్ట్ర మహిళా అభివృద్ధిశిశు సంక్షేమ శాఖ గత ఏడాది ఏప్రిల్ నుంచి తప్పించింది.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు61 సం.రాల వరకు సర్వీసులో కొనసాగుతూ గౌరవ వేతనంతో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి గుర్తింపుగా ఉద్యోగ విరమణ సమయంలో గప్రభుత్వం ప్రత్యేక ప్యాకేసి ప్రకటించింది. ఏడాది గడిచిపోతున్నా రిటైర్డ్ మెంట్‌బెనిఫిట్స్ అడ్రస్ లేకుండా పోయింది. పదవీ విరమణ పొందిన తమకు రావాల్సిన

వివరాలు 2లో..





2లో..

# ఉమ్మడి నల్గొండ జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లపై జలసౌధలో సమావేశం

**హాజరైన రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**నల్గొండ ప్రతినిధి సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:** రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి మన జిల్లాకు చెందిన ఉత్తమ్ కుమార్ రెడ్డి కావడం మనకు సానుకూలంశమని,పెండింగ్ ప్రాజెక్ట్ లు అన్ని స్పీడప్ అవుతున్నాయని రోడ్డు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ..నేను 2005 లో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారిని ఒప్పించి శీలితీది సొరంగానికి శ్రీకారం చుట్టామని,ఇది ప్రపంచంలోనే





2లో..

# రిజర్వేషన్లు ఇచ్చాకే ఎన్నికలకు.. మొగ్గు

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నిర్ణయం**

**గడువులోగా ఎన్నికలు జరిగినా?**

**పార్టీ నిర్ణయం పాటించాల్సిందే అంటున్న కాంగ్రెస్ శ్రేణులు**

**కామారెడ్డి డిక్లరేషన్‌కు కట్టుబడ్డ కాంగ్రెస్**

ఎన్నికల సంఘం ఆదేశం మేరకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలు, ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలు ప్రకటించే పనిలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. ఈనెల 2న గ్రామ పంచాయతీలకు సంబంధించి మండలాల వారీగా ఓటర్ల తుది జాబితాలు విడుదల చేశారు. నేడు మండల పరిషత్, జిల్లా పరిషత్తులకు సంబంధించి ఓటర్ల తుది జాబితాలు, పోలింగ్ స్టేషన్ల వివరాలను విడుదల చేయనున్నారు. ఎన్నికల సంఘం తన పని తాను చేసుకుంటూ వెళుతుంది. ఏ క్షణాన నోటిఫికేషన్ వచ్చిన ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉంది. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతే స్థానిక ఎన్నికలపై దృష్టి సారిస్తామని రాష్ట్ర పార్టీ అధిష్టానం నిర్ణయించింది.

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

ఈనెల 8న హైదరాబాదులో జరిగిన టిపిసిసి విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్య క్షుడు మహేష్ కుమార్ గౌడ్ బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని కామారెడ్డి డిక్లరేషన్ అమలుచే



2లో..

## సాయుధ రైతాంగ పోరాటానికి మతం రంగు పులిమితే చరిత్ర హీనులవుతారు

**తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మీ పాత్ర ఎక్కడ.. బిజెపి సమాధానం చెప్పాలి**

**పేదలకు భూ పంపిణీ చేసి ఆత్మగౌరవాన్ని పెంచింది కమ్యూనిస్టులే**

**4 వేల మంది కమ్యూనిస్టు యోధుల బలిదానమే వీర తెలంగాణ పోరాటం**

**సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి వి.రాఘవులు**

**భువనగిరి రూరల్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** వీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ప్రజా విజయాలువాస్తవాలు వక్రీకరణ అనే అంశంపై మంగళవారం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ అధ్యక్షతన పట్టణ కేంద్రంలోని శ్రీ సాయి ఫంక్షన్ హాల్ లో సిపిఎం జిల్లా ప్రజా

## రిజర్వేషన్లు ఇచ్చాకే ఎన్నికలకు మొగ్గు

### (మొదటి పేజీ తరువాయి..)

తీరుతామని ఆ తర్వాతనే స్థానిక ఎన్నికలకు వెళ్తామని ప్రకటించడంతో ఈ నెలాఖరులోపు ఎన్నికలు జరుగుతాయనేది ప్రతి ఒక్కరిలో అనుమానం రేకెత్తిస్తుంది. ఈనెల 15న కామారెడ్డిలో బీసీల సమరభేరి సభను నిర్వహిస్తున్నందున విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు సెప్టెంబర్ 30 లోపు స్థానిక ఎన్నికలు జరుగుతాయా అనేది కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లోనే సందేహం తలెత్తుతుంది. ఓటర్ల జాబితాలు, పోలింగ్ స్టేషన్ల వివరాలు, రాజకీయపక్షాల నాయకుల సమావేశాలు జిల్లా, మండల స్థాయిలో నిర్వహిస్తున్న క్రమంలో కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయం గ్రామాల్లో నెలకొన్న పొలిటికల్ హీట్ ను చల్లార్చినట్లు అయ్యింది. జిల్లా కాంగ్రెస్ కమిటీలను, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుల ఎన్నికను కూడా రెండు మూడు నెలల్లో పూర్తిచేసేలా కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యాచరణను రూపొందించింది. ఈ పరిణామాలను పరిశీలిస్తుంటే స్థానిక సమరం నిర్వహించడంలో మరి కొంత జాప్యం జరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. బీసీ రిజర్వేషన్లు సంబంధించి అసెంబ్లీలో కూడా బిల్లు పెట్టిన సంగతి తెలిసిందే. రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో కూడా చర్చించి ఏకగ్రీవంగా బిల్లు ఆమోదించారు. కామారెడ్డి డిక్లరేషన్కు కట్టుబడిన కాంగ్రెస్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక ఎన్నికలకు వెళ్తుంది అనడంలో సందేహం లేదు. ఎన్నికలకు ముందు బీసీలకు ఇచ్చిన హామీ అమలు చేసి తీరడమే తమ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వము కృత నిశ్చయంతో ఉంది. బీసీల 42 శాతం రిజర్వేషన్ల అమలు కాంగ్రెస్ సవాల్ గా తీసుకుంది. ఢిల్లీలో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు కూడా చేపట్టారు. కేంద్ర ప్రభుత్వంపై ఆర్డినెన్స్ తెచ్చే విషయంలో ఒత్తిడి తెచ్చారు. ఇంకా ఆందోళన కార్యక్రమాలు కొనసాగించేందుకుగాను ఈ నెల 15న కామారెడ్డిలో బీసీల సమరభేరి సభను నిర్వహిస్తున్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాల వివరాలను విడుదల చేస్తుండడంతో గ్రామాల్లో రాజకీయపక్షాల నాయకులు ఎన్నికల ప్రచార కార్యక్రమాలకు సన్నద్ధమవుతున్నారు. ఎన్నికల హడావుడి గ్రామాల్లో ప్రారంభమైంది. వినాయకనవరాత్రుల సందర్భంగా వివిధ రాజకీయ పక్షాల నాయకులు విగ్రహాల ఏర్పాటుకు, అన్నదానాల నిర్వహణకు తమ వంతు విరాళాలు అందజేసి ఓటర్లను ప్రసన్నం చేసుకున్నారు. గ్రామాల్లో ఓటర్లను ఆకర్షించే పనుల్లో నిమగ్నయ్యారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొనడంతో రాజకీయ పక్షాల నాయకులు కొంతమేరకు వెనకడుగు వేస్తున్నారు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాతే స్థానిక సమరం లోకి దూకుదామని ఆలోచిస్తున్నారు. నల్లగొండ జిల్లాలో కొత్త గ్రామపంచాయతీలు కలుపుకొని 868 ఉన్నాయి. 353 ఎంపీటీసీ స్థానాలు 33 జెడ్పిటిసి స్థానాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 23 జడ్పిటిసి స్థానాలు, 235 ఎంపీటీసీ స్థానాలు 486 గ్రామపంచాయతీలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 జెడ్పిటిసిలు, 178 ఎంపీటీసీ స్థానాలు 428 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఆయా గ్రామాలలో మండలాలలో ఎన్నికల హడావుడి ప్రారంభమైన క్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలకు వెళ్తామని తేల్చి చెప్పింది. ఈ రిజర్వేషన్లకు కేంద్ర ప్రభుత్వము ఆమోదం తెలుపుతూ ఆర్డినెన్స్ జారీ చేస్తే స్థానిక ఎన్నికలు అనుకున్న సమయంలోపు జరుగుతాయి. లేని పక్షంలో మరి కొంత జాప్యం జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం కూడా కోర్టును మరికొంత గడువు ఇవ్వాలని కోరే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. ఏమి జరుగుతుందోనని రాజకీయ పక్షాల శ్రేణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఎప్పుడో..

### (మొదటి పేజీ తరువాయి..)

ప్రయోజనాల నిమిత్తంసంబంధిత అధికారులకు లిఖితపూర్వకంగా గోడు వినిపించుకున్నా పట్టించుకునేనాధుడే కరువయ్యాడు. 40 ఏళ్ల పాటు నామ మాత్రం వేతనాలపై విధులునిర్వహిస్తూ శ్రమను దారపోసి సేవలు అందించి నేడు ఉత్తి చేతులతో ఇంటికివచ్చామన్న నిర్వేదం బాదిత ఐసిడిఎస్ సిబ్బందిలో వ్యక్తమోతుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఐసిడిఎస్ ఉద్యోగులకు విరమణ ప్రయోజనం ప్రకటించినప్పటికీ వాటిని కార్యాచరణలోకి తీసుకరాలేకపోయింది. అంగన్వాడికేంద్రాల్లో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందే ఆయాలకు రూ.50 వేలు, టీచర్లకురూ.లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని ప్రకటించింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంఎన్నికల ముందు మరోక్క అడుగు ముందుకు వేసి తాము అధికారంలోకి రాగానేఆయాలకు రూ. లక్ష, టీచర్లకు రూ.2 లక్షల బెనిఫిట్స్ ఇస్తామని ప్రకటించింది. కానీకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిపోతున్నా అంగన్వాడికేంద్రాల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన రిటైర్డ్ ఉద్యోగుల ప్రయోజనాలను ఇచ్చేదిశగా కార్యాచరణపై దృష్టి సారించడం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తరిటైర్డ్ మెంట్స్ బెనిఫిట్స్ రెట్టింపు అవుతాయని ఆశ పెట్టుకున్న బాదితుల ఆశలుఅడియాశలుగానే మారాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో సుమారుగా 4206 ఐసిడిఎస్ కేంద్రాలుకొనసాగుతుండగా, అందులో యాదాద్రి జిల్లాలో 901, సూర్యపేట జిల్లాలో 1209,నల్లగొండ జిల్లాలో 2096 కొనసాగుతున్నాయి. గత ఏడాది ఏప్రిల్ 30 లోపు 109ఆయాలు, 20 మంది టీచర్లు పదవీ విరమణ పొందారు. ఏడాది గడుస్తున్నా వీరికి నయా పైసా రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ అందిన దాఖలాలు లేవు.ఇప్పట్లో వచ్చేనా...ఏళ్ల తరబడి గ్రామాల్లో పిల్లలకు, మహిళలకు సేవలందించిన ఆంగన్వాడీ టీచర్లు, ఆయాలు, రిటైర్మెంట్ తర్వాత ఆదాయం లేక ఇబ్బందులు పడుతున్నారు.ఏడాది గడిచిపోతున్న రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందకపోవడం వల్ల వైద్య ఖర్చులు, ఇళ్ల అద్దె, పిల్లల పెళ్లిళ్లు వంటి విషయాలు పెద్ద సమస్యగా మారాయి. జీవితం మొత్తం ప్రభుత్వ సేవలో గడిపాం. ఇప్పుడు మాకు రావాల్సిన హక్కులు కూడా ఇవ్వకపోవడం బాధాకరమని వారు వాపోతున్నారు.ప్రజావాణిలో విన్నపం..ఈ సమస్యపై రిటైర్డ్ ఉద్యోగులు కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో విన్నపం సమర్పించారు. బకాయిలను వెంటనే చెల్లించాలని,మేము మళ్లీ ఉద్యోగం చేయలేం, వృద్ధాప్యంలో ప్రభుత్వ సహాయం మాత్రమే మాకు దక్కాలని కోరుకుంటున్నామని పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జీవితాంతం ప్రభుత్వానికి సేవలందించిన మా సమస్యను కనీసం పట్టించుకునే నాతుడే కరువయ్యారని, వృద్ధాప్యంలో బెనిఫిట్స్ అందక మానసిక, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు రిటైర్డ్ టీచర్లు తమ ఆవేదనలను వెలిబుచ్చుతున్నారు.

## ఉమ్మడి నల్గొండ జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ పై జలసౌధలో సమావేశం

### (మొదటి పేజీ తరువాయి..)



అతిపెద్ద ఇరిగేషన్ టన్నెల్ అని, ఎస్ ఎల్ బి సి పూర్తి అయితే కృష్ణాలో అలకేటెడ్ నీటినిగ్రావిటీ ద్వారా తెచ్చుకోవచ్చన్నారు. రాజకీయ దురుద్దేశంతో పదేళ్లు పక్కన పెట్టారని,2027 నాటికి ఎస్ ఎల్ బి సి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి,ఇరిగేషన్ మంత్రి చెప్పడం సంతోషమన్నారు.సాగర్ బ్యాక్ వాటర్ చాలా విలువైనవని, వాటిని చివరి వరకు అందేలా లైనింగ్ కోసం టెండరింగ్ చేసినందుకు ఇరిగేషన్ మంత్రికి రైతుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.నార్కట్ పల్లి మండలం జిల్లాలో ఫ్లోరైడ్ ప్రభావం ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో ఒకటని,అందుకే బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్ట్ చేపట్టామని రిటైర్డ్ ఇంజనీర్లతో పలుమార్లు స్వయంగా చర్చించి ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టామన్నారు.రిజర్వాయర్ ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రారంభించామని అన్నారు.ఉదయ సముద్రం డ్రింకింగ్ వాటర్ లెవెల్ మెయింటైన్ చేస్తూ..బ్రాహ్మణ వెల్లెంల కు రెగ్యులర్ గా వాటర్ పంపింగ్ చేయాలనిరాష్ట్ర మంతా వర్షాలు పడ్డా..నల్గొండ జిల్లాలో కట్టంగూరు, మునుగోడు, నార్కట్ పల్లిలో వర్షాలు అతి తక్కువ పడ్డాయన్నారు ఇప్పుడు డ్రింకింగ్ వాటర్ కు ప్రాబ్లం ఉందని పంటకు సాగునీటి కోసం చూస్తున్నారని రైతులు పంటలు ఎండిపోయే పరిస్థితి ఉన్నదని పంపులు రెడీగా ఉన్నాయన్నారు. అధికారులకు ప్రతిసారి చెప్పాలా..? వాటర్ పంపింగ్ చేసి రిజర్వాయర్ ద్వారా సాగు నీరు అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. అంతేగాక.. అప్రోచ్ కెనాల్స్ పూర్తి చేసి దిగువన చెరువులు నింపాలనే ప్రయత్నం చేస్తు న్నామని చెప్పారు.ఇప్పటికే కొత్త ఆయకట్టు సృష్టించామనిఅన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులకు వేసిన..ఈ ప్రాజెక్ట్ కు ఇప్పటి వరకు రివైజ్డ్ టెండర్లు చేయలేదన్నారురైతులకు సాగునీరు అందించాలని పైపు లైన్ కోసం నా సొంతంగా 30లక్షలు ఖర్చు చేశానన్నారు300 కోట్లు బ్రహ్మణ వెల్లెంల కోసం కేటాయించాలని కోరుతు1్0 శాతం నిధులు..సుమారు 3వేల కోట్లు ఖర్చు చేస్తే ఉమ్మడి జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ అన్ని పూర్తి అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, బాలు నాయక్, వేముల వీరేశం, మందుల సామెల్, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కుందూరు జైవీర్ రెడ్డి తదితరులున్నారు.

## సాయుధ రైతాంగ పోరాటానికి మతం రంగు పులిమితే చరిత్ర హీనులవుతారు

### (మొదటి పేజీ తరువాయి..)

సదస్సు నిర్వహించారు సదస్సుకు ముఖ్యఅతిథిగా సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవి. రాఘవులు హాజరై మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం ప్రపంచంలో ఎన్నో పోరాటాలకు స్ఫూర్తినిచ్చిందని, నాడు తెలంగాణ ప్రాంతంలో దొరలు, జాగిర్దారులు, పటేల్ పట్వారిలు, నైజాం రజాకారు యూనియన్ సైన్యాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి దోపిడీ, పీడనలను,వెట్టి చాకిరిని నిర్మూలించడమే కాకుండా ప్రజలకు గౌరవాన్ని తెచ్చిపెట్టిందన్నారు. 4 వేల మంది రక్త తర్పణతో లక్షలాధి ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిపెట్టి చరిత్ర అని పోరాట చరిత్రను గుర్తు చేశారు. పేదలకు, ముఖ్యంగా మహిళలకు విద్యను అందించే విషయంలో ఆంధ్ర మహాసభ నాయకత్వంలో వయోజన విద్యాను ప్రారంభించి లక్షలాది గ్రామాల్లో చదువు చెప్పిందన్నారు.పోరాటం ద్వారా అనేకమంది కవులు కళాకారులు బండి యాదగిరి,సుద్దాల హనుమంతు,సి నారాయణరెడ్డి,కాలోజి నారాయణరావు లాంటివారు అనేకమంది సాయుధ రైతాంగ పోరాటంలో ప్రజలను చైతన్యం చేశారని గుర్తు చేశారు.ఘనమైన చరిత్ర కలిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ, ముస్లింల గొడవగా వక్రీకరణ చేయాలని భావిస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్ లకు ఈ పోరాటంతో ఎలాంటి సంబంధం లేదన్నారు.వీర తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను ఎవరో చెరిపేస్తే చెరిగిపోయేది కాదని, ప్రజలు ఉన్నంతవరకు ఈ చరిత్ర ఉంటుందని ఈ పోరాట చరిత్రను గ్రామ గ్రామాన నేటి తరానికి అందించాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై, వారి వారసులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం,దాసరి పాండు, గుంటోజు శ్రీనివాసచారి, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, పైళ్ల యాదిరెడ్డి,గద్దె నర్సింహా జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి, దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, బొల్లు యాదగిరి, ఎండి పాషా, బొడ్డుపల్లి వెంకటేశం,గుండు వెంకట నర్సు, గంగదేవి సైదులు,దోడ యాదిరెడ్డి,మద్దేపురం రాజు, బోలగాని జయరాములు, అవ్వారు రామేశ్వరి,రాచకొండ రాములమ్మ,యంఏ.ఇక్బాల్ వనం ఉపేందర్, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గడ్డం వెంకటేశం, రాగిరు కిష్టయ్య, మల్లెపల్లి లలిత, బల్గూరి అంజయ్య, కోట రామచంద్రారెడ్డి, గోశిక కరుణాకర్, పైళ్ల గణపతి రెడ్డి,దూపటి వెంకటేష్,ర్యాకల శ్రీశైలం, పోతరాజు జహంగీర్, వేముల బిక్షం, గాడి శ్రీనివాస్, కొల్లూరు ఆంజనేయులు, బుర్రు అనిల్,నూకల భాస్కర్ రెడ్డి, రామచంద్రం వివిధ మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు

## అభివృద్దే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలి

### మున్సిపల్ ప్రత్యేక అధికారిణి హేమలత

భువనగిరి రూరల్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



మున్సిపాలిటీలలో అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన100 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపల్ కమిషనర్ జి రామలింగం ఆధ్వర్యంలో అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రత్యేక అధికారిని, డిసిఓ హేమలత హాజరై వంద రోజులలో చేపట్టబడిన పనుల వివరములు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ రిసోర్స్ పార్క్ డంపింగ్ యార్డ్ ను సందర్శించి అక్కడ జరుగుతున్నటువంటి వర్మీ కంపోస్టింగ్ ప్రాసెస్, పొడి చెత్తను రీసైక్లింగ్ చేయు విధానమును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వాటికి సంబంధించి సూచనలు, సలహాలు తెలియజేశారు. శ్రీగ్ద వెంచర్ లో పట్టణ ప్రకృతి వనాన్ని పరిశీలించి అక్కడి నుండి ఏబిసి సెంటర్ (యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్)ను సందర్శించి ఆ తదుపరి స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నందు నూతనంగా ఏర్పాటు చేసిన సి.ఎస్.సి సెంటర్ ను సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతన్నల తిప్పలు

**గరిడేపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**




గరిడేపల్లి మండలంలో యూరియా కోసం రైతులు పడిగాపులు కాసే పరిస్థితి కొనసాగుతోంది. మంగళవారం మండల కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్ కు 600 బస్తాల యూరియా చేరుకోగా, రైతులు ఆధార్ కార్డులతో ఉదయం నుంచి క్యూ లైన్లలో నిలబడ్డారు. అయితే అక్కడ రైతులందరి ఆధార్ కార్డులు సేకరించి, కేవలం 15 నుంచి 20 మందికి మాత్రమే తలా రెండు బస్తాలు ఇచ్చి, మిగతావారి ఆధార్ కార్డ్ లను స్టాక్ అయిపోయిందని బయటికి విసిరేయడంతో వారు ఆగ్రహానికి గురయ్యారు. రైతులు 600 బస్తాలు వచ్చి, కేవలం 20 మందికే ఎలా ఇచ్చారు? మిగతా బస్తాలు ఎక్కడకు వెళ్లాయి? అని ప్రశ్నించడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సమాచారం అందుకున్న గరిడేపల్లి ఎస్సై నరేష్ అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడి వారిని శాంతింప చేశారు. మండల వ్యవసాయ అధికారి ప్రీతం కుమార్ మాట్లాడుతూ, గరిడేపల్లి మండలానికి సుమారు 5000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, ఇప్పటివరకు కేవలం 3000 మెట్రిక్ టన్నులు మాత్రమే అందాయని, ఇంకా 2000 మెట్రిక్ టన్నులు త్వరలో రానున్నాయి అని తెలిపారు. అయితే ఇప్పటికే నాట్లు వేసి 15-20 రోజులు అయినా, యూరియా అందకపోవడంతో పంట దిగుబడులు తగ్గే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**బ్లాక్ మార్కెట్‌లో యూరియా:**

మండలంలో యూరియా బ్లాక్ మార్కెట్‌కి చేరుతోందని రైతులు ఆరోపిస్తున్నారు. కొన్ని ప్రైవేట్ ఎరువుల దుకాణాల్లో యూరియా బస్తా కోసం 500 నుంచి 600 రూపాయల వరకు వసూలు చేస్తున్నారంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా అక్రమదందా ఎలా జరుగుతోందో అధికారులు విచారణ చేసి, బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.

## చేనేత కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటాం

**ఆలేరు, సెప్టెంబర్ 9 ,ప్రభాతవార్త:**



చేనేత కార్మికుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణం వై ఎస్ ఎన్ గార్డెన్ లో నేతన్న పథకాల అవగాహన సదస్సు కార్యక్రమం, ఆలేరు మాజీ సర్పంచ్ చింతకింది మురళి బి ఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై 500 మందితో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రజా పాలనలో అభివృద్ధి లక్ష్యంగా రేవంత్ సర్కార్ ముందుకెళుతుందని అన్నారు. పార్టీలో కొత్త పాత అనే తారతమ్యం లేకుండా అందరూ కలిసి పోయి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు చేరే విధంగా కృషి చేయాలని అన్నారు.. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో చేనేత కార్మికులకు పెద్దపీట వేస్తానని. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చింతకింది మురళి మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం సైనికుడిలా పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి,టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈసారపు యాదగిరి గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షు నీలం పద్మ,ఓ బి సి రాష్ట్ర కార్యదర్శి ఎగ్గిడి శ్రీశైలం, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, బీజాన భాస్కర్, రాపోల్ ప్రకాష్, రామానుజం, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు, ఉపాధ్యాయులకు సన్మానం

**నేరేడుచర్ల ,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**



వాసవి వనిత క్లబ్‌ల సేవా వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా నేరడుచర్లలో సోమవారం రాత్రి శ్రీకోదండ రామాలయంలో స్థానిక జర్నలిస్టులను, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. జర్నలిస్టులు టి ఎన్ స్వామి, అలక సైదిరెడ్డి, ఈగ శ్రీనివాసరావు,బుడిగె శంకర్ సమకూరివీరయ్య,షర్టు శ్రీనివాస్, యుగంధర్,రవీందర్,కొప్పు రామకృష్ణ, సతీష్,పుల్లారావు సైదులు,బాలకృష్ణ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వై నరస కుమారి,డి ఉపేందర్,సిహెచ్ వెంకటేశ్వర్లు,ఎం శ్రీనివాస్‌రెడ్డి, కందిబండ అనసూయ,కే శ్రీనివాస్,కే స్రవంతి,జి శ్రీదేవి,పి శ్రీధర్,బి అక్కయ్య బాబువి శ్రీనివాస్, లను పూలమాలలతో శాలువాలతో జ్ఞాపకాలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, డిస్ట్రిక్ట్ వీఆర్వో గరిణె అరుణకుమారి,డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, వాసవి క్లబ్ అధ్యక్షుడు ఐత కృష్ణ సుమంత్ , వనితకుల అధ్యక్షురాలు గరిణె జ్యోతి, మాజీ అధ్యక్షులు గొల్ల సుధాకర్ , ఊటుకూరు నటరాజ్, వనిత క్లబ్ మాజీ అధ్యక్షురాలు కందిబండ నర్మదా,పోలిశెట్టి వెంకటేశ్వర్లు, గరిణె వాసు,చెరుకురాము,పోలిశెట్టి సంధ్య, పాల్వాయి గోపాలకృష్ణ, చందాకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గోవులుపై విజ్ఞాన పరీక్షలు

**గరిడేపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**



గో సేవ విభాగ్ ఆధ్వర్యంలో గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్ ,జడ్పీహెచ్ఎస్‌విద్యార్థులకు మంగళవారం గోవుల పై విజ్ఞాన పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గోవులతో మానవాళికి కలిగే ఉపయోగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల స్థాయిలో గెలుపొందిన వారికి నగదు బహుమతులతో పాటు షీల్డ్ అందజేసామని, 90 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించిన వారు జిల్లా, రాష్ట్ర స్థాయి పరీక్షలకు అర్హులు అవుతారని పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయిలో విజేతలకు లక్ష రూపాయల బహుమతి అందజేయనున్నట్లు వెల్లడించారు.పరీక్షలో పాల్గొన్న ప్రతివిద్యార్థికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ పరీక్షల్లో సేంద్రియ వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, గోపోషణ ఆవశ్యకత తదితర అంశాలపై ప్రశ్నలు ఉన్నాయని వారు వివరించారు. కార్యక్రంలో బహుమతుల దాత మాశెట్టి శ్రీహరి,గో సేవా సభ్యులు సపావత్ రాము,కొలిపాక జగదీష్,సలిగంటి వాసు,సలిగంటి మనోజ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రసన్న, జెడ్‌పిహెచ్ఎస్ హెచ్ఎం నాగమణి, ఉపాధ్యాయులు సాయికృష్ణ, నాగరాజు, రామ్ రెడ్డి, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ చత్రూ నాయక్ కు సన్మానం

**గరిడేపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**




రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైన గరిడేపల్లి మండల ఎంఈఓ పానుగోతు చత్రూ నాయక్ ను మంగళవారం గరిడేపల్లి జిల్లాపరిషత్‌ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా ఆయన విద్య రంగానికి చేసిన సేవను కొనియాడారు. చత్రూనాయక్ కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ రావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమలో జిహెచ్ఎం లు సువర్ణ, యూటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు నాగేశ్వర రావు, వెంకటరెడ్డి, జిల్లాకార్యదర్శి బాల సైదిరెడ్డి, పిఆర్‌టియూ అధ్యక్ష కార్యదర్శులు కృష్ణారెడ్డి, సైదిరెడ్డి, రాష్ట్ర అసోసియేట్‌అధ్యక్షులు దయాకర్, ఎస్‌టియూ మండల అధ్యక్ష కార్యదర్శులు నరసింహారావు, నాగరాజు జిహెచ్ఎం లు నాగమణి, కనకయ్య, నర్స కుమారి,నాగమణి,పిచ్చయ్య,వీరబాబు,సాయిలు తో పాటు మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాద్యాయులు,ఉపాద్యాయులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి

### ఇద్దరికి తీవ్ర గాయాలు

**గరిడేపల్లి సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**



మండలంలోని రాయినిగూడెం గ్రామ శివారులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా మరో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింతలపాలెం మండలం ఎర్రగుంట తండా గ్రామానికి చెందిన భూక్య కృష్ణ తన తండ్రి బాధ్య,అత్త కమిలి మోటార్‌సైకిల్ పై గరిడేపల్లి నుంచి హుజూర్‌నగర్ వైపుకు వెళుతుండగా ఎదురుగా వస్తున్న కారు ప్రమాదవశాత్తు ఢీకొనడంతో మోటార్ సైకిల్ పై ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స కోసం హుజూర్‌నగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో భూక్యా భాగ్య (60) చనిపోయాడు.గాయపడిన కృష్ణ కమీలిని మెరుగైన చికిత్స కోసం హుజూర్‌నగర్ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండడంతో కోదాడ ఆసుపత్రికి తరలించినట్లు గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ తెలిపారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## వైభవంగా సుదర్శన హోమములు, పారాయణములు

**మేళ్లచెరువు సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**




స్థానిక శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం సుదర్శన హోమములు, పంచామృత అభిషేకములు, సహస్రనామ అర్చనలు, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు,మంగళ హారతులు,పలు పూజాకార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో హనుమాచాలీసా పారాయణములు,అర్చనలు,అభిషేకములు,మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు,కీర్తనలు,గుడిసేవలు,విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవా చార్యులు, బట్టర్ శేషు,సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహన కృష్ణమాచార్యులు,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమా రాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

**నేరేడుచర్ల ,సెప్టెంబర్ 9 ,ప్రభాతవార్త :**



నేరేడుచర్ల లోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా ప్రజాకవి,పద్మ విభూషణ్ కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు,ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, ఉపాధ్యాయులు యం. సైదులు, రషీద్ ఖాన్, జానకి రాములు, శౌరి, వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ, నరసింహారావు, మాధవి, నాగమణి, అర్జున్,ఎన్ వెంకటేశ్వర్లు,భానుమతి బికోజి,టి రామమూర్తి,ఎం బాలు యాదగిరి,శ్రీనివాస్ రెడ్డి, చల్లా వెంకటేశ్వర్లరావు, ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఆర్వీలు శీనయ్య, కృష్ణారెడ్డి, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాలోజీ ఆశయ సాధనే ఆయనకు ఘన నివాళి

**కోదాడ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**

తెలంగాణ ఆస్తిత్వ దీప స్తంభం, తెలంగాణ భాష, సంస్కృతి కి ప్రతీక, పద్మవిభూషణ్, ప్రజాకవి కాళోజీ నారాయణరావు ఆశయాలను సాధించడమే ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని అన్నారు.మంగళవారం కాళోజి జయంత్యుత్సవాన్ని"ప్రజా చైతన్య వేదిక"ఆధ్వర్యంలోయం.యస్ కళాశాల ఆవరణలో నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరహక్కుల ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఆయన ఎక్కడ తెలంగాణ ప్రజలు దోపిడి,అణచివేతకు గురైనా తీవ్రంగా స్పందించే వాడన్నారు. నిజాం పాలనలో రెండు సార్లు వరంగల్ నుండి బహిష్కరణకు గురీ అయ్యాడన్నారు.నిజాం వ్యతిరేక పోరాటం నుండి నేటి పాలకుల వరకు వారి ప్రజావ్యతిరేక విధానాలను నిర్భయంగా నిలదీసిన యోధుడు కాళోజీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన కవితా పంక్తులు"ప్రాంతేతరులు దోపిడీ చేస్తే ప్రాంతం నుండి తరిమి కొడతాం,



ప్రాంతం వాడే దోపిడీ చేస్తే ప్రాంతంలోనే పాతరేస్తం"ఉద్యమ నినాదమైంది. ఆయన ఆశయ సాధనకు కృషి చేయడమే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో రామనర్సయ్య, మొగిలిచర్ల అంజయ్య, నరసింహారావు,చలికంటి రామారావు, బడుగుల సైదులు, మామిడి రామారావు, గురులింగం,అరునోదయ ఉదయగిరి,వక్కంతుల నరసింహారావు,ముత్తారపు రామారావు,రాఘవరెడ్డి పాల్గొన్నారు.

## యూరియాను రైతులకు సరిపడ పంపిణీ చేయాలి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి**

**అనంతగిరి, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త:**

యూరియా కొరతలు నివారించి రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయాలని అదేవిధంగా బ్లాక్ మార్కెట్టు యూరియాను అధిక ధరకు అమ్ముతున్న దుకాణాలపై చర్యలు తీసుకోవాలని శనివారం పట్టణంలోని పిఎసిఎస్ కార్యాలయం ముందు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు గోస విని సరిపడా యూరియా పంపిణీ చేయాలన్నారు. యూరియా అందించడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని అన్నారు. రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.ఇప్పటికైనా తమ తీరు మార్చుకొని రైతులకు కావలసినంత యూరియా పంపిణీ చేసి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.రైతుల ప్రయోజనాల కోసమే పనిచేస్తామని చెబుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దానిని అమలు



చేయడంలో తమ చేతలలో నిరూపించుకోవడం లేదన్నారు. వట్టి మాటలు కట్టిపెట్టి ఇప్పటికైనా రైతులకు సకాలంలో యూరియా అందించాలని అన్నారు. డిసెంబర్ 26న సిపిఐ ఆవిర్భవ వేడుకలు ఖమ్మం జిల్లా కేంద్రాలు జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. అదేవిధంగా సెప్టెంబర్ 17 వారోత్సవాల్లో భాగంగా అనంతగిరి మండలంలో సెప్టెంబర్ 16న సురవరం సుధాకర్ రెడ్డి సంస్కరణసభ కోదాడలో జరుగుతున్నట్లు అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలు కానీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎరసాని రవి,నాగబద్రం, డేగ వీరన్న,బత్తిని వీరబాబు,షేక్ మీరంబి,పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై సవితి తల్లి ప్రేమ చూపుతున్న కేంద్ర ప్రభుత్వం

**కోదాడ, సెప్టెంబర్9, ప్రభాతవార్త:**



కేంద్రం నుండి యూరియా తెప్పించడంలో బిజెపి కేంద్ర మంత్రులు, ఎంపీలు పూర్తిగా విఫలం చెందారని తెలంగాణ రైతుసంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోల్లు ప్రసాద్ అన్నారు.మంగళవారం స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయములో సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రశాంతిని మున్సిపల్ పరిధిలోని తమ్మర గ్రామానికి చెందిన 20 మంది రైతులు కలిసి యూరియా కొడతాను తీర్చాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలాలు పొట్టకు వస్తున్న సమయం లో యూరియా కొరత ఏర్పడటంతో పంట దిగుబడి తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతారని, అలా జరగకుండా రైతులకు ఇబ్బంది లేకుండా యూరియాని అందించాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 8 మంది బిజెపి ఎంపీలు ఉండి కూడా రైతు కష్టాలను తీర్చడంలో పూర్తిగా విఫలం చెందారని అన్నారు. ఇకనైనా రైతులు ఇబ్బంది పడకుండా తక్షణమే యూరియాను అందించాలని లేనిపక్షంలో రెండు మూడు రోజులలో రైతులతో భారీగా ధర్నాలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ప్రచార మాధ్యమా లలో యూరియా కొరత లేదని చెప్తున్నా వ్యవసాయ శాఖ వారు మాత్రం రైతులకు యూరియా అందించడంలో విఫలం చెందారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాతంగి ప్రసాద్,నరేష్,గోపాల్, చంటి, ఏసుపాదం,జయ సూర్య, కనగాల పూర్ణయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తుది జాబితా విడుదల

**నడిగూడెం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**

ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి ఓటర్ల తుది జాబితా నేడు విడుదల చేయనున్నారు.ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మండల,జిల్లా స్థాయిలో రాజకీయ పక్షాల నాయకులతో సమావేశాలు నిర్వహించారు.అభ్యంతరాలు స్వీకరించి పరిష్కరించారు.ముసాయిదా జాబితాలు కూడా విడుదల చేశారు.ఇక నేడు తుది జాబితా విడుదల చేయనున్నారు.జిల్లాలో 23 జడ్పిటిసిలు 235 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి.కొత్తగా ఏర్పడ్డ గ్రామపంచాయతీలను కలుపుకొని 486 గ్రామపంచాయతీలు ఉన్నాయి.1272 పోలింగ్ కేంద్రాలుఉన్నట్లు నిర్ధారించారు. జిల్లాలో మండలాల వారీగా ఓటర్లు 6,94,815 మంది ఉన్నట్లు ముసాయిదా జాబితా ద్వారా వెల్లడించారు.ఈనెల 6న పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల ముసాయిదా జాబితా ప్రకటించిన అధికారులు నేడు తుది జాబితా ప్రకటించనున్నారు.

## ఎఫ్ ఆర్ ఎస్ లో నమోదు చేయాలి

**నడిగూడెం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థి వివరాలు ఫేషియల్ రికగ్నేషన్ యాప్ లో నమోదు చేయాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి భాను నాయక్ కోరారు. మంగళవారం నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో బోర్డు మంజూరు చేసిన నిధులతో చేపడుతున్న పనులను పరిశీలించారు. పనుల తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాల లో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థి తరగతులకు హాజరయ్యేలా అధ్యాపకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి కళాశాలలో 100 ఎఫ్ఆర్ఎస్ నమోదును రెండు రోజుల్లో పూర్తి చేయాలని కోరారు. అధ్యాపకులు అందరూ గ్రూపుల వారీగా ప్రత్యేక నమోదుకు కృషి చేయాలి అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డి విజయ నాయక్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా భారత్‌బాబు

**మునగాల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని జగన్నాథపురం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న వక్కవంతులు భరత్‌బాబు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు గా ఎంపి కైనట్లు ఎంఈఓ పిడతల. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయుల్లో ఒకరైన భరత్ బాబు గుర్తింపు పొందడం అభినందనీయం అన్నారు.అనంతరం భరత్ బాబు మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగావిద్యాభివృద్ధికి పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్నట్లు చెప్పారు.వృత్తిపట్ల నిబద్ధత,అంకితభావంతో పనిచేయడం,బోధనోపకరణాల ద్వారా వినూత్నపద్ధతిలో బోధన గావించడం,ఈ అవార్డుకు ఎంపిక కావడంజరిగిందన్నారు.మండల విద్యాధికారి పి.వెంకటేశ్వర్లు, హెచ్.ఎం. సతీష్‌కుమార్,ఉపాధ్యాయులు గ్రామపెద్దలు ప్రజలు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇకపై విద్యార్థితో పాటు సమాజసేవలో కూడా పాలుపంచుకున్నట్లు తెలిపారు.




## ఘనంగా కాళోజి జయంతి

**నడిగూడెం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**



స్థానిక కొల్లు లక్ష్మీనరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రజాకవి,పద్మ విభూషణ్ కాళోజి నారాయణరావు111వ జయంతి వేడుకలను జాతీయసేవా పథకం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డి. విజయ నాయక్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అక్షర రూపం దాల్చిన ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ళకు కలయిక. అని యావత్ తెలంగాణకు తెలియజేసిన మహా మేధావి అని, నా గొడవ పుస్తకం ద్వారా పుట్టు కనీది, చావు నీది బ్రతుకంతా సమాజానిది అంటూ సమాజం పట్ల బాధ్యతను గుర్తు చేసిన ప్రజాకవి కాళోజీ అని ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ షేక్ జాన్ పాషా ,కర్నాటి శ్రీధర్ బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మునగాల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**




సీజన్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్లో విద్యార్థుల ఆరోగ్య వ్యక్తి గత జాగ్రత్త పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రతి విద్యార్థి ఆహారం తినే ముందు చేతులు శుభ్రం చేసుకోవాలని,శుభ్రమైన బట్టలు ధరించాలని తెలిపారు.ఆరోగ్య విషయంలో మేలకువులు జాగ్రత్తలతో అంటూ వ్యాధులు దూరం చేయవచ్చునారు. వేడివేడి ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ స్రవంతి వైద సిబ్బంది శ్రీనివాసరావు , సురేష్ నాగలక్ష్మి. హాస్టల్ వార్డెన్ లు సలీం, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**నడిగూడెం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**




మాదకద్రవ్యాలను దరిచేరనీయవద్దని,మాదకద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలపై విద్యార్థులకు మంగళవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంపాక్ట్ ట్రైనర్, యాంటీ నార్కోటిక్ సోల్జర్ వీరవెల్లి శ్రీలత యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. గ్రామాల్లో యువతను, ప్రజలను చైతన్య పరచాలన్నారు. చిన్న వయసులో మాదకద్రవ్యాలకు అలవాటు పడితే బంగారు భవిష్యత్తు దెబ్బతింటుందన్నారు. ప్రభుత్వము వీటి నిర్మూలనలో ప్రత్యేక చర్యలను తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నానో యూరియా ద్వారా అనేక ప్రయోజనాలు

**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 9:**
నానో యూరియా వాడడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని సహాయ వ్యవసాయ సంచాలకులు లీ . సరిత, మండల వ్యవసాయ అధికారి ముని కృష్ణలు రైతులకు తెలియజేశారు. మంగళవారం నానో యూరియా గురించి హాలియాలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నానో యూరియా అనేది నానోటెక్నాలజీ సహాయంతో తయారు చేయబడిన ద్రవ రూపంలో ఉండే నత్రజని ఎరువు దీని వాడకం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయనీ నానో యూరియా మొక్కలకు సమర్థవంతంగా నత్రజనిని అందిస్తుందనీ, పంట దిగుబడిని పెంచడంలో సహాయపడుతుందనారు. సాంప్రదాయ యూరియా వాయువుగా మారి వాతావరణం లోకి విడుదలై పర్యావరణానికి హాని చేస్తుందనీ, భూగర్భ జల వనరులకు ఇబ్బంది కలగడమే కాకుండా , నేలకు కూడా చాలా నష్టం కలిగిస్తుందన్నారు. సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా తక్కువ మొత్తంలో వాడడం వల్ల ఇది మట్టి, నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుందనీ, నానో యూరియా ద్రవ రూపంలో ఉండటం వల్ల, రవాణా, నిల్వ చేయడం సులభతరమన్నారు. పంట ఆరోగ్యం, నాణ్యమైన ఉత్పత్తికి పచ్చిరొట్ట, సేంద్రియ, జీవన ఎరువులు ఎలా ఉపయోగపడతాయో నానో యూరియా



కూడా అంతే ఉపయోగపడుతుందనీ, వరి పంటకు నాటు వేసిన 20 నుండి 25 రోజుల తర్వాత ఒకసారి ఎకరాకు 500ఎం.ఎల్ నానో యూరియా పిచికారి చేసుకోవాలనీ, అలాగే 45 నుండి 50 రోజుల తర్వాత ఒకసారి ఎకరాకు 500ఎం.ఎల్ నానో యూరియా పిచికారి చేసుకోవాలనీ న్యానో యూరియా వివిధ మండలాలలోని ఎరువుల దుకాణాలలో అందుబాటులో ఉన్నాయి కావున రైతు సోదరులు ఉపయోగించుకోవాలని సూచించారు.

## సేవాలాల్ సేన నల్లగొండ జిల్లా నూతన కన్వీనర్ గా అశోక్ నాయక్ ఎన్నిక

***హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 9 :***



సేవాలాల్ సేన నల్లగొండ జిల్లా నూతన కన్వీనర్ గా అనుముల మండలం వీర్లగడ్డ తండా కు చెందిన నేనావత్ అశోక్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాదులోని సేవలాల్ సేన రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో సేవలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోతు రాంబాబురావు నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన నల్లగొండ జిల్లా నూతన కన్వీనర్ గా నేనావత్ అశోక్ నాయక్ ను ఏకిగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా అశోక్ నాయక్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు కావస్తున్నా నేటికీ జిల్లాలో వేలాది మంది గిరిజనులకు కనీసం కూడు, గూడు, నీడ లేక పరితపిస్తున్నారని, ఇప్పటికీ రేషన్, ఆధార్ కార్డులు లేక దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారన్నారు. గిరిజనుల అభ్యున్నతికి ఏటా ప్రభుత్వాలు కేటాయించే కోట్లాది రూపాయలు నిధులను దారి మళ్లించకుండా ప్రజాప్రతినిధులు చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే గిరిజనుల సమస్యల కోసం సేవలాల్ సేన నిరంతరం పోరాడుతుందన్నారు. అనంతరం నాపై నమ్మకం ఉంచి ఇచ్చిన ఈ పదవిని తూ.చ తప్పకుండా నెరవేరుస్తానని సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ యాస భాష కోసం కృషి చేసిన మహా కవి కాళోజి

ఇన్చార్జి హెచ్ఎం ఏ. అమృతఘ్యనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు

**ప్రభాతవార్త తిరుమలగిరి సాగర్ సెప్టెంబర్ ౦౯ :** స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నేత మహాకవి కాలోజీ నారాయణరావు తెలంగాణకు అందించిన సేవలు చిరస్మరణీయమని హై స్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఆకురాతి అమృతయ్య అన్నారు. కాలోజి నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం ను పునస్క రించుకొని మంగళవారం తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తన రచన ద్వారా ప్రజలను చైతన్య పరిచారని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను, ఆలోచనలను భావితరాలకు అందులో విద్యార్థులకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాలుజి నారాయణరావు జీవితాంతం తెలంగాణ యాస భాష కోసం తీవ్రంగా కృషి చేసి అనేకమైనటువంటి రచనలు కథలు తీసుకొచ్చి సాహిత్య రంగానికి వెన్నుదన్నుగా నిలిచారన్నారు. తెలుగు ఉపాధ్యాయులు మంజుల పద్మ,



ఇటికాల కుమారస్వామి లు మాట్లాడుతూ కాళోజి నారాయణ రావు జయంతి సందర్భంగా అప్పటి ప్రభుత్వం 2014 నుంచి తెలంగాణ భాషా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ ,ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు వై .సరోజినీ దేవి, ఎస్. కె గౌసియా, పత్తిపాటి వినయ్ కుమార్, డాక్టర్. మే రావత్ భాను నాయక్, లక్ష్మీరాం, అనిత దేవి, సాయిబాబు, సత్య నారాయణ, రాములు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలి

**డిండి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త,** తెలంగాణలో స్థానిక సంస్థల్లో జనాభా దామాషా ప్రకారం విద్యా ఉద్యోగాల్లో మరియు రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి వారి విద్యా ఉద్యోగ రాజకీయ అభివృద్ధికి తోడ్పడాలని అఖిలభారత యాదవ మహాసభ దిండి మండల అధ్యక్షులు బద్దెల శ్రీనివాస్ యాదవ్ కార్యనిర్వాక అధ్యక్షులు యస్.సి.ఎల్. అశోక్ యాదవ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా స్థానిక యాదవ్ సంఘం భవన ప్రాంగణంలో నిర్వహించిన అఖిల భారత యాదవ మహాసభ డిండి మండల కార్యవర్గ సమావేశంలో వారు వివిధ అంశాలపై చర్చించారు ఈ సందర్భంగా డిండి గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బయ్య మల్లయ్య యాదవ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అదేవిధంగా త్వరలోనే అన్ని గ్రామ కమిటీలను ఏర్పాటు చేసుకుంటామని అందుకు వివిధ గ్రామాలను సందర్శిం చడానికి తేదీలను ప్రకటించడం జరిగింది. ఆ తర్వాత మండల స్థాయిలో పెద్ద ఎత్తున అఖిల భారత యాదవ మహాసభ మండల విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. అంతేకాకుండా స్థానిక మండల కేంద్రంలో భవన నిర్మాణ చేపట్టాలని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి జక్కుల ఆంజనేయులు, ఉపాధ్యక్షులు చాట్ల గెలవాలయ్య, కార్యదర్శి బాతక మహేష్, కోశాధికారి గొడుగు రాజు, నాయకులు కడారి పెద్దయ్య, వావిళ్ళ సాలయ్య, శ్యామలయ్య, వడ్లకొండ జంగయ్య, నక్క శ్రీనివాస్, సైదులు తదితర మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు..



# నాగార్జున సాగర్ వార్త

## గర్భిణీలు పుష్టికరమైన ఆహారం తీసుకోవాలి




**శాలిగౌరారం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 9 :** గర్భిణీ స్త్రీలు ప్రతీ రోజు పుష్టి కరమైన ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని శాలిగౌరారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు గుజిలాల్ శేఖర్ బాబు కోరారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆసుపత్రి లో కాంగ్రెస్ నాయకులు పుల్లూరి దేవేందర్ నాగలక్ష్మి దంపతులు మండలం లోని గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. క్లబ్ జోన్ చైర్మెన్ బుడిగె శ్రీనివాసులు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికహారం తీసుకొని డాక్టర్లు చెప్పిన సలహాలు,సూచనలు పాటించాలని కోరారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ నిత్యం ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టుతున్నారన్నారు. కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు దునక వెంకన్న, వైద్యాధికారిణిలు శిల్ప, శ్వేత, పిహెచ్ఎన్ రాములమ్మ, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వివిధ గ్రామాల గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నూతన కమిటీ సభ్యులను కలిసిన నాయకులు

చిట్యాల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నూతన ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్, కాసం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అశోక్ లను పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి పబ్బు వెంకన్న గౌడ్, కట్టంగూర్ మండల అధ్యక్షుడు నీలం నాగరాజు, నకిరేకల్ టౌన్ మాజీ అధ్యక్షుడు పల్స శ్రీను, బిక్షం తదితరులు ఉన్నారు.

## యురియా కోసం తప్పని తిప్పలు

**డిండి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త,** యూరియా కొరకు రైతుల కష్టాలు తప్పడం లేదు. అవసరమైన యూరియా సరఫరా చేయడంలో అధికారులు వివరిస్తున్న తీరుకు నిరసనగా రైతుల ఆందోళన కొనసాగుతున్నాయి. యూరియా వచ్చిందని తెలియగానే తెల్లారేసరికి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆఫీసు వద్ద రైతులు క్యు లైన్లో బారులు తీరుతున్నారు. ఈ ఖరీఫ్లో ఇప్పటివరకు 510 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేస్తామని, ప్రతిరోజు 220 బస్తాలు రావడంతో రైతుల ఆధార్ కార్డు ద్వారా వేలిముద్ర తీసుకొని మనిషికి రెండు బస్తాలు చొప్పున అందజేస్తున్నామని, రైతులకు భూమి పట్టాదారు పాసుపుస్తకం లో భూమి ఎక్కువ ఉన్నవారికి ప్రతిరోజు రెండు బస్తాల చొప్పున వారికి అందజేస్తున్నామని ఏవో రెహానా తెలిపారు.



# ప్రభుత్వ ఐటీఐ డిండికి గర్వకారణం

## మంత్రి చేతుల మీదగా పురస్కారం అందుకున్న రమావత్ శ్రీను




**డిండి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త,** ప్రభుత్వ ఐటీఐ డిండి లో సహాయ శిక్షణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న రామవత్ శ్రీను 2025 సంవత్సరానికి గాను ఐటీఐ స్కిల్ ట్రైనింగ్ అవార్డును అందుకున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని కార్మిక ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీస్ శాఖ గౌరవ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి ప్రదానం చేశారు. ఈ అవార్డు రామవత్ శ్రీను అభివృద్ధి, శిక్షణ ప్రమాణాల మెరుగుదల మరియు విద్యార్థుల శిక్షణలో చూపిన నిబద్ధతకు గుర్తింపుగా లభించింది. ఈ గౌరవం ద్వారా ప్రభుత్వ ఐటీఐ డిండి కు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా, ప్రభుత్వ ఐటీఐ డిండి ప్రిన్సిపాల్ శ్రీ రామవత్ శ్రీనుని అభినందిం చారు. ఈ పురస్కారం సంస్థకు గర్వకారణమని పేర్కొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్ప

*నార్కెట్ పల్లి, ప్రభాతవార్త సెప్టెంబర్ 09*



నార్కెట్ పల్లి, చౌటబావి గ్రామం వాస్తవ్యులు పైళ్ళ లింగారెడ్డి మాదవి కుమారుడు పైళ్ళ శివరెడ్డి పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు నిస్స హాయులకు బాటసారులకు బిక్షాటన చేసేవారికి 100మందికి అన్నదానం చేయడం జరిగింది.పైళ్ళ లింగారెడ్డి మాట్లాడుతూ మొదటిసారి ఇక్కడ అన్నదానం చేపియడం ఇంతమంది నిరుపేలను చూస్తుంటే బాధగా ఉంది మరియు నా కొడుకు పుట్టినరోజు ఇంతమంది ఆకలితీర్చటం సంతోషంగా ఉందని.ఇకపై నా ముఖ్యమైన రోజులను ఇంతమంది నిరుపేదల మధ్య జరుపుతాను అని తెలియ్యజేశాడు. ఈ కార్యక్రమంలో దుబ్బాక శ్రీధర్,గార్దన్సు వెంకటేశ్వర్లు,కల్లెం సత్తి రెడ్డి, సోమ సుధాకర్ రెడ్డి సోమా ప్రతాప్ రెడ్డి, సోమా బుచ్చి రెడ్డి, కల్లెం శ్రీనివాస్ రెడ్డి సోమా రామిరెడ్డి, సోమా మనోహర్ రెడ్డి(చింటూ),సోమ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది వెంకటయ్యగౌడ్ కు ప్రసన్న రాజ్ నివాళులు

**కట్టంగూర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త,**కట్టంగూరు మండలం మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దోని భావి కి చెందిన బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు పెద్ది బాల నరసింహా గౌడ్ తండ్రి వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకొని మంగళవారం వారి నివాసానికి వెళ్ళి వెంకటయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళర్పించి తద నంతరం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు బిఆర్ఎస్ రాష్ట్ర నాయ కులు నలగాటి ప్రసన్నరాజ్. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఉట్కూరు ఏడుకొండలు, జిల్లా నాయకులు మేకల రమేష్, నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు గుండాల మల్లేష్ గౌడ్, అంతటి నాగేష్, గాదగోని మురళి, గాధగోని వెంకన్న గౌడ్ , పెద్ది జానయ్య, పెద్ది సీతారాములు, రాచకొండ రవి, గ్రామ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# నేడు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి

**గట్టుప్పల్, 9 సెప్టెంబర్,ప్రభాతవార్త:**



స్వాతంత్ర్య సమరయోధురాలిగా వెలిగిన ధైర్యనక్షత్రం చాకలి ఐలమ్మ.నాడు దేశ సేవకు తమ జీవితంత్యాగం చేసిన మహిళల కథలు అరుదుగా మన ముందుకువస్తాయి, అలాంటి ఒక మహిళ చాకలి ఐలమ్మ. ఆమె 1905లో తెలంగాణలో ఒక చిన్న గ్రామంలో జన్మించారు. చిన్నప్పటి నుంచి అసాధారణ ధైర్యం కలిగిన బాలికగా స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. నాడు ప్రజలపై బ్రిటిష్‌వారి దాడులు,పన్నులు,అన్యాయాలకు గ్రామస్థ మహిళలను కలిపి స్వాతంత్ర్య ఉద్యమచర్యలకు ప్రేరణ ఇచ్చారు.వారిని సంఘటితం చేసి,నిరసనలు,పోరాటాలు చేశారు.ఆమె ప్రజలకోసం చేసిన కార్యకలాపాలు బ్రిటిష్ పాలకులకు పెద్ద తలనొప్పిగా మారాయి.అనేకమార్లు అరెస్టు అయ్యినాకూడా స్వాతంత్ర్య పోరాటాన్ని చేసి ప్రజల హృదయాల్లో చోటు చేసుకున్నారు.స్వాతంత్ర్యం అనంతరం ఐలమ్మ మహిళలకు విద్య,వృత్తులపై ప్రోత్సాహం,సామాజిక న్యాయాలు సాధించడానికి జీవితాంతం కృషి చేశారు.ఆమె ఆశయాలు ఎల్లకాలం ఆదర్శంగా నిలుస్తాయి.తన జీవితాన్ని సమాజ సేవకు అంకితం చేశారు.ఆమె గాథ సమాజ జీవితం, పోరాటం,త్యాగం సమాజసేవకు అంకితమయ్యాయి.

# ఘనంగా కాళోజి జయంతి

*చండూరు రూరల్,9సెప్టెంబర్,ప్రభాతవార్త:*



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం కాళోజీ నారాయణ రావు జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడివో బండి యాదగిరి ఆధ్వర్యంలో అధికారులు సిబ్బంది పాల్గొని కాళోజీ నారాయణ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.జాతీయ ఉద్యమంలో కాళోజీ చేసిన త్యాగాలు,సామాజిక సమానత్వం కోసం చేసిన కృషిని స్మరించు కుంటూ, ఆయన చూపినమార్గం నేటితరాలకు స్ఫూర్తి దాయకమన్నారు. గ్రామీణ అభివృద్ధికోసం అందరూ కృషి చేయాలన్నారు.ఈ కార్య క్రమంలో కార్యాలయ సిబ్బంది,అధికారులు,పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకవి కాళోజి జయంతి వేడుకలు

*కొండమల్లేపల్లి,9సెప్టెంబర్,ప్రభాతవార్త:*



ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలను తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని కొండమల్లేపల్లి గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి డాకునాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.డాకునాయక్ మాట్లాడుతూ స్వరాష్ట్ర ఉద్యమానికి తన రచనలతో స్ఫూర్తిని నింపిన తెలంగాణ సాంస్కృతిక ప్రజాకవి కాళోజీ నారాయణరావు అన్నారు.రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి శంకర్, బిల్ కలెక్టర్ అందుగుల ప్రవీణ్, రాంరెడ్డి, లక్ష్మణ్, అంజియ, పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.




# పర్యావరణ పరిరక్షణలో అందరం భాగస్వాములం కావాలి...

...ఆర్డీవో శ్రీదేవి



**చండూరు,9సెప్టెంబర్,ప్రభాతవార్త:** ప్రకృతిని గౌరవించుకొని ప్రతి ఇల్లు మొక్కలతో కళకళలాడాలని,విద్యార్థి దశలోనే పర్యావరణ పరిరక్షణ పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని చండూరు ఆర్డీవో శ్రీదేవి పిలుపునిచ్చారు. మంగళవారం మున్సిపల్ కమీషనర్ ఎల్.మల్లేశం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పర్యావరణ సంరక్షణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బహుమతులను అందజేశారు.రైజింగ్ తెలంగాణ 100 రోజులు కార్యక్రమంలోభాగంగా చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 8పాఠశాలల విద్యార్థులకు వాసరచన ,చిత్రలేఖనం పోటీలు నిర్వ హించగా, విజేతలైన వారికి ఆర్డీవో శ్రీదేవి బహుమతి ప్రదానం చేశారు. తెలుగు ఉపాధ్యాయుడు మద్దోజు సుధీర్‌బాబు వ్యాఖ్యాతగా వ్యవ హరించిన ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం, మండల విద్యాధికారి వి.సుధాకర్‌రెడ్డి,జెడ్పీహెచ్ఎస్ ప్రధానో పాధ్యా యుడు ఏ.కోటేశ్వర్‌రెడ్డి,ఫిజికల్ డైరెక్టర్ జి.కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఎమ్మార్పిఎస్ ఉద్యమాన్ని జిల్లావ్యాప్తంగా బలోపేతం చేస్తాం....



**చండూరు,9సెప్టెంబర్,ప్రభాతవార్త:** సామాజిక అంశాలపై వివిద రూపాలలోపోరాటం చేసేందుకు ఎమ్మార్పిఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు అన్నారు. ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేశం పిలుపుమేరకు చండూరు మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు.సమావేశంలో ముఖ్య అతిథిగా వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్ ఉద్యమాన్ని జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేస్తామని,అనేక సామాజిక అంశాలపై వివిద రూపాలలో పోరాటం చేపేందుకు పూతన కమిటి నిర్మాణ ప్రక్రియను మొదలు పెట్టామని అందులోభాగంగా జిల్లా ఉపాధ్యక్షునిగా అన్నెపాక శంకర్‌మాదిగను ఎన్నిక చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా శోభన్ మాదిగ,కందుల మధు,శ్రావణ్,కోటేష్,తదితరులు పాల్గొన్నారు.


# తన జీవితాన్ని ప్రజల కోసం అంకితం చేసిన మహా నాయకుడు

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 9** తెలంగాణ కోసం,తెలంగాణ ప్రజల హక్కుల కోసం, నిక్కచ్చిగా పోరాడిన మహా వ్యక్తి కాళోజీ నారాయణరావు తన జీవితాంతం తెలంగాణ ప్రజల కోసం అంకితం చేసిన మహనీయుడు అని జిల్లా ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఉమేష్ అన్నారు. మంగళవారం కాళోజీ నారాయణరావు జయంతిని తెలంగాణ భాషా దినోత్సవం గా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేయగా ఎంపీడీవో కార్యాలయంలో కాలోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి ఆయన గొప్పతనాన్ని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీ ఓ సుధాకర్, సూపరింటెండెంట్ రజిత, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీయూ నాల్గవ స్నాతకోత్సవంతో కొత్త ఉత్సాహం

### ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్.

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 9** అక్కడ మిక్ లో అత్యుత్తమ ఉత్సవం స్నాతకోత్సవానికి సన్నద్ధమవుతున్నట్లు ఉపకులపతి ఆచార్య కాజా హుస్సేన్ తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆయా విద్యా సంవత్సరాలలో అభ్యసించిన విద్యార్థులకు డిగ్రీ పట్టాలను ప్రధానం చేసే అతి ముఖ్యమైన విద్యా పండుగ స్నాతకోత్సవం. 2007లో ప్రారంభమైన విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకమైన నాల్గవ స్నాతకోత్సవానికి సిద్ధమవడం సంతోషకరమని, మరింత ఉత్సాహాన్ని నింపి అభివృద్ధి పదంలో నడిపించడానికి ఉపయోగపడుతుందన్నారు. సెప్టెంబర్ 15న జరగనున్న స్నాతకోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ విశ్వవిద్యాలయ కులపతి హోదాలో హాజరుకానున్నట్లు, ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ ఆచార్య బి.ఎస్ మూర్తి అతిథిగా హాజరై ప్రసంగించ నున్నారు. ఈ దఫా 22 పిహెచ్డి పరిశోధకులకు , 57 పీజీ విద్యార్థులకు స్వర్ణ పథకాలు, పట్టాలు అతిథుల చేతులమీదుగా అందించ నున్నారు. ఈ స్నాతకోత్సవంతో 2022, 23, 24 విద్యా సంవత్సరంలో డిగ్రీ 16210 మరియు పీజీ 3200 , బీఈడీ పూర్తిచేసిన 7800 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలు ప్రకటించనున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధ్యాపకుల్లో నూతన ఉత్సాహాన్ని నింపే అకాడమిక్ చర్చలు, అతిథుల ప్రసంగాలతో కొత్త లక్ష్యాలను నిర్దేశించి వాటి సాధన దిశగా అడుగులు వేయనున్నట్లు ఉపకులపతి తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నూతనంగా ఎల్.ఎల్.బి మరియు ఫార్మసీ కళాశాల ఏర్పాటుకు అనుమతి



లభించినట్లు, రానున్న విద్యా సంవత్సరములు ఎంఈడి బిపిఈడి మరియు గవర్నర్స్ వంటి కోర్సుల సాధన కు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వివిధ వసతి గృహాలు మరియు అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ నిర్మాణ పనులు జరుగుతున్నట్లు వివరించారు. అక్కడమిక్ సంస్క రణల్లో భాగంగా 75!! హాజరు విధిగా అమలు చేస్తున్నట్లు, నైపుణ్యాల పెంపునకు అదనపు కోర్సులు, టాస్క్ ద్వారా అదనపు తరగతులుతోపాటు వివిధ సంస్థల తో జరిగిన అవగాహన ఒప్పందాలను వివరించారు. ఇంజనీరింగ్ విద్యార్థులు చేపట్టిన నూతన ప్రాజెక్టులు వారిలో ఉత్సాహాన్ని నింపి క్రొత్త ఆవిష్కరణలవైపు అడుగులు వేస్తున్నట్లు, విద్యార్థులు అధ్యాపకులు తమ పరిశోధనలను నాణ్యమైన జర్నల్స్ లో మాత్రమే ప్రచురణకు పరిగణించి నాణ్యత కు అధిక ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. 2028లో న్యాక్ అక్రిడిషన్లో ఏ ప్లస్ సాధనకు ప్రణాళిక బద్ధంగా సాగుతున్నట్లు తెలిపారు. ఈ ప్రెస్ మీట్ లో సి ఓ ఈ డా జి ఉపేందర్ రెడ్డి , డా లక్ష్మీ ప్రభ, డా సంధ్యారాణి, డా ప్రవళిక పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ అఫ్ చిట్యాల ఆధ్వర్యంలో యువవికాస్ కార్యక్రమం

**చిట్యాల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త**

లయన్స్ క్లబ్ అఫ్ చిట్యాల ఆధ్వర్యంలో యువవికాస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల, మండలంలోని చిన్న కాపర్తి జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం ఒక ప్రత్యేక మోటివేషనల్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్ గూడూరి అంజి రెడ్డి ప్రసంగంతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ, ఉన్నత లక్ష్యాలను సాధించే ధైర్యం కలిగేలా సూచనలు చేశారు. యువవికాస్ డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ యర్రమాద శ్రీనివాస్ విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో విద్య, కృషి, సేవా భావం ఎంత ముఖ్యమో వివరించారు. చిన్న కాపర్తి పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు భూపాల్ రెడ్డి, చిట్యాల ప్రధానో



పాధ్యాయులు బి సుశీల, లయన్స్ క్లబ్ అఫ్ చిట్యాల అధ్యక్షులు లయన్ రవీందర్ గౌడ్ జనగాం, కార్యదర్శి లయన్ నర్సింహా గౌడ్ రేగులగడ్డ, జాయింట్ సెక్రటరీ లయన్ పంతంగి కరుణాకర్ గౌడ్, ఉపాధ్యక్షులు లయన్ పొన్నం లక్ష్మయ్య గౌడ్, సభ్యులు గంగపురం భాస్కర్ గౌడ్ ఉన్నారు.

## పెద్దకాపర్తిలో కాళోజీ జయంతి - ఉపాధ్యాయ దినోత్సవం

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని, అలాగే సెప్టెంబర్ 5వ తేదీ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాళోజీ, సర్వేపల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ యాస, భాష, అస్తిత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రజాకవి కాళోజీ కవిత్వం స్వరాష్ట్ర ఆకాంక్షకు జ్వాల నింపిందన్నారు. కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు తాటి చంద్రమోళి ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈకార్యక్రమంలో ఆవుల జానయ్య, విద్యా కమిటీ మాజీ వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్, ఉపాధ్యాయులు లుకేందర్ రెడ్డి, దొడ్డికైలాసం, యుగేందర్ రెడ్డి, లచ్చిరెడ్డి, విజయలక్ష్మి, యాదగిరి రెడ్డి, యశోదరారెడ్డి, రాధా, రవీందర్, సంతోష్, వెంకటేశం, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అస్తిత్వం కాళోజి... డాక్టర్ బిల్లీ యాదయ్య.

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 9** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నిర్వహించిన ప్రముఖ తెలంగాణ వైతాళికులు డాక్టర్ కాళోజి గారి జయంతి మరియు తెలంగాణ భాషా దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వ హించారు. ఉదయం జరిగిన కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య కాజా అంతా మరియు రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవిలు ఘనంగా నివాళులర్పించి కాళోజి సామాజిక, పౌర హక్కుల సాహిత్య ఉద్యమాల్లో క్రియాశీలక పాత్రను స్వరూపం కొనియాడారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ నిక్కచ్చైన తెలంగాణ వాదిగా, సరళమైన భాషలో అనునిత్యం తెలంగాణ అస్తిత్వం ప్రతిభింబించేలా కవిత్వం రాస్తూ చైతన్యపరిచిన వైతాళికుడని కొనియాడారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ ప్రియ అధ్యక్షత వహించగా ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పాఠ్యప్రణాళిక సంఘం అధ్యక్షులు డాక్టర్ బెల్లి యాదయ్య మాట్లాడుతూ ఈరోజు తెలంగాణ సాహిత్యానికి తెలంగాణ సంస్కృతికి తెలంగాణ అస్తిత్వానికి ప్రత్యేక గౌరవం దక్కిందంటే దానికి కారణం కాళోజి గారు అని ఆయన కొనియాడారు. కాలాన్ని ఎదిరించి నిలిచి తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడడంలో కాళోజి గారిది





పాత్ర అని తెలియజేశారు తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రత్యేకగా నిలిచిన కాళోజి గారి జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం జరుపుకోవడం శుభసూచకమని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ప్రసంగకర్తగా విచ్చేసిన తెలంగాణ జీవ కవి మునాసు వెంకట్ మాట్లాడుతూ తెలంగాణ యాస భాష లకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన కవి కాలేజీ గారని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల డీన్ ప్రొఫెసర్ అంజిరెడ్డి గారు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ప్రజా సంబంధాల అధికారి డా మధు లక్ష్మల్ల వివిధ శాఖల అధ్యాపకులు డాక్టర్ శ్రావణ్ డాక్టర్ షరీఫ్, తెలుగు అధ్యా పకులు గంగాధర నరసింహం డాక్టర్ ఎమ్మానంద్, డాక్టర్ అనితకుమారి, డాక్టర్ మద్దిరాల సత్యనారాయణరెడ్డి వివిధ శాఖల అధ్యాపకులు పాల్గొన్నారు.





## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యువ వికాస్ కార్యక్రమం

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త :**





చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో యువ వికాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటివేషనల్ స్పీకర్ గూడూరి అంజిరెడ్డి విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం, పట్టుదల, క్రమశిక్షణ, ఉన్నత లక్ష్య సాధన వంటి అంశాలపై ప్రేరణ కల్పించారు.విద్యార్థులతో ఇంటరాక్షన్ నిర్వహించి సందేహాలు నివృత్తి చేశారు. యువ వికాస్ జిల్లా చైర్మన్ యర్రమాద శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో విద్య, సమయం విలువ, కృషి, సేవాభావం ప్రాముఖ్యతను వివరించారు. యువ వికాస్ కార్యక్రమం విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వేదికగా నిలుస్తుందని అన్నారు. లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు జనగాం రవీందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలన్నారు. విద్యార్థుల అభివృద్ధి కోసం లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఎంతో ఉత్సాహం, ప్రేరణ పొందారని తెలిపారు. పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం భూపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి రేగులగడ్డ నరసింహా గౌడ్, సహాయ కార్యదర్శి పంతంగి కరుణాకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్, సభ్యుడు గంగాపురం భాస్కర్ గౌడ్, ఉపాధ్యాయులు బాలకృష్ణ, నయీముద్దీన్, ఆశ్రఫ్అలీ, మాధవి, సాయిబాబా, చంద్ర శేఖర్, అబ్దుల్ గఫార్ తదితరులు పాల్గొన్నారు

## 108 అంబులెన్స్లో ప్రసవం... తల్లి బిడ్డ క్షేమం

**నార్కట్పల్లి ప్రభాత వార్త సెప్టెంబర్ 9** పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళకు 108 లో సిబ్బంది ప్రసవం చేశారు. పండంటి మగ బిడ్డకు జన్మనివ్వగా తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కట్టంగూరు మండలం ఎర్ర సాని గూడానికి చెందిన ఊటు కూరి అంజలి సోమవారం రాత్రి పురిటి నొప్పులు వచ్చాయి. దీనితో కుటుంబ



సభ్యులు అంజలిని ఆస్పత్రికి తీసుకువెళ్లే ప్రయత్నంలో భాగంగా 108 అంబులెన్స్ కు ఫోన్ చేశారు. సమాచారం అందుకున్న నార్కట్పల్లి 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే ఏరాసానిగూడెంకు వెళ్లి అంజలిని ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గం మధ్యలోనే పురిటి నొప్పు లు ఎక్కువై అంబులెన్స్ లోనే ప్రసవించింది. కాల్ సెంటర్ డాక్టర్ సూచనల మేరకు వైద్యం అందించి నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. టెక్నీషియం వెంకటేశం.ఫైలెట్ రవి. లను అంజలి కుటుంబ సభ్యులు అభినందించారు.

# ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడీని నియంత్రించాలి




### మెడికల్ మాఫియాను అరికట్టాలి

**నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 9 :** అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నల్గొండ జిల్లా కేంద్రంలో ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడితోపాటు ప్రైవేట్ మెడికల్ దందా విచ్చలవిడిగా పెరిగిపోయిందని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ అన్నారు. నలగొండ జిల్లా కేంద్రంలోని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ కార్యాలయం శ్రామిక భవనంలో ప్రజా సంఘాల సమావేశం అంబటి చిరంజీవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులతో ప్రజలు అనారోగ్యానికి గురై, ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తే రకరకాల టెస్టుల పేరుతో యదేచ్చగా అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి విచ్చలవిడి దోపిడికి పాల్పడుతున్నారని ఆయన అన్నారు. జిల్లాలో వైద్యం వ్యాపారంగా మారిపోయిందని, ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు రోగులను ఆర్థికంగా పీల్చి పిప్పి చేస్తున్నాయని అన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల నుంచి వైద్యం కోసం వచ్చేవారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని, చిన్నపాటి రోగానికి కూడా పలు రకాల వైద్య పరీక్షలు చేయించి సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. ప్రైవేట్ మెడికల్ షాపులు తమ ఇష్టానుసారంగా మందులను డాక్టర్ రిస్క్రిప్షన్ లేకుండానే అధిక ధరలకు విక్రయిస్తున్నారని తెలిపారు. కనీసం ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని దుయ్యబట్టారు. డ్రగ్స్ నియంత్రణ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వ అనుమతులు లేని హాస్పిటల్స్ స్కానింగ్ సెంటర్స్, మెడికల్ షాపులపై వెంటనే చర్యలు చేపట్టాలని రెగ్యులర్గా అధికారులు పర్యవేకించాలని ఆయన డిమాండ్ చేశారు ప్రైవేట్ ఆస్పత్రిలో ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎమ్.ఎస్) జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షులు బిరెడ్డి సత్తిరెడ్డి, జిల్లా నాయకులు గజ్జి రవి, ఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొంగరాల నరసింహ, బొమ్మిడి నగేష్, జిల్లా నాయకులు దాసరి నరసింహ, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు మామిడోజు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు బండారు వెంకన్న, అంబటి నరసయ్య, కల్లూరు అయోధ్య, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి పోలే పవన్ పాల్గొన్నారు.

## ముగిసిన వందరోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమం

**నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబర్ 9 :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందరోజుల ప్రణాళిక కార్యక్రమం మంగళవారం ముగిసింది.. ఈ సందర్భంగా నల్గొండ పట్టణంలోని పలు ప్రాముఖ్యత కలిగిన ప్రాంతాలలో శానిటేషన్ డ్రైవ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ మున్సిపల్ సహాయ కమిషనర్ రవీందర్ రెడ్డి రాంనగర్ మున్సిపల్ పార్కులో జరుగుతున్న శానిటేషన్ కార్యక్రమాలను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రోజుల ప్రణాళిక సందర్భంగా నల్గొండ పట్టణంలో శానిటేషన్పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా చిన్న కాలువలో పెద్ద కాలువలలో మిషన్లో కార్మికులతో కలిసి పూడికతీత పనులు చేపట్టడం జరిగిందన్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో చెట్లను నాటి వాటి సంరక్షణ కార్యక్రమాలు చేయడంతో పాటు ఇంటింటికి చెట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనధికార భవనాలను గుర్తించి వాటికి అసైన్మెంట్లు చేసి భువన యాప్ లో వివరాలు పొందుపరచడం జరిగిందన్నారు. అక్రమంగా ఉన్న ట్రేడ్ లైసెన్స్,నల్లాలను గుర్తించి వాటిని రెగ్యులర్ చేయడం జరిగిందని తెలిపారు. తడి చెత్త పొడి చెత్త హానికర చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు గడ్డం శ్రీనివాస్, నంద్యాల ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామిక కవి కాళోజి

### సిలివేరు సాహితి కళా పీఠం ఆధ్వర్యంలో కాళోజీ జయంతి వేడుకలు

**నల్గొండ టౌన్ సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:** అన్యాయాన్ని ఎదిరించి జీవితకాలం ప్రజాస్వామిక దృక్పథంతో బతికిన కాళోజి ఆశయాలను కొనసాగించాలని తెలంగాణ జీవకవి మునాసు వెంకట్ అన్నారు. మంగళవారం సాయంత్రం సిలివేరు సాహితీ కళా పీఠం ఆధ్వర్యంలో జరిగిన కాళోజీ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నల్లగొండలోని ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం గ్రంథాలయంలో సిలివేరు లింగమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మునాసు వెంకట్ మాట్లాడుతూ కవిగా కథకుడిగా అనువాదకుడిగా కాళోజి ప్రజాస్వామిక విలువలకు కట్టుబడ్డారన్నారు. ప్రముఖ కవి చింతోజు మల్లికార్జున్ మాట్లాడుతూ నిజాం రాజు పై కాళోజి చూపిన తెగువ తర్వాత కవులకు మార్గదర్శకమైందన్నారు. సృజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ళ ఆనంద్



మాట్లాడుతూ.. శ్రీశ్రీ వంటి మహాకవి చేత లూయి ఆరగాన్ వంటి కవిగా కీర్తించబడ్డ కాళోజి అన్యాయంపై, అసమానతలపై తిరుగుబాటు బావుటా ఎగురవేశారన్నారు. ఈ కార్యక్రమంలో సృజన సాహితీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాగర్ల సత్తయ్య, గంగాధర నరసింహ, కోమటి మధుసూదన్, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, నర్సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కార్యాలయంలో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

**నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 9 :** ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచనల మేరకు అడిషనల్ ఎస్పి రమేష్ మంగళవారం కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా కవి, స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కాళోజి సేవలు మరువలేనివవి అని అన్నారు. కార్యక్రమంలో ఏఓ శ్రీనివాసులు, ఆర్ఐ సంతోష్, డిపిఓ సిబ్బంది, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా గ్రంథాలయం చైర్మన్ కు ఘన సన్మానం...



**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 9** మజీద్ కమిటీ సభ్యుడు షేక్ సమద్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా గ్రంథాలయం చైర్మన్ హాఫిజ్ ఖన్. శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా లోని అన్ని గ్రంధాలయాలు అభివృద్ధికి తోడుపడుతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు ఇమామ్ మతిన్ ,కరీం ఖాన్ ,రహీం అలీ యాసిన్ ఖాన్, కలీం, తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ వార్త

## తెలంగాణకు జీవితాన్ని అంకితం చేసిన మహాకవి కాళోజి

**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, సెప్టెంబరు 9 :**



పుట్టుక నీది చావు నీది, బ్రతకంతా దేశానిది "అని చాటి చెప్పడమే కాకుండా, తన జీవితాన్ని తెలంగాణకు అంకితం చేసిన "ప్రజాకవి" కాలోజీ నారాయణరావు మహనీయుడని ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి ,నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి అన్నారు. కాళోజి నారాయణరావు 111వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కాళోజి నారాయణ రావు చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తన రచనల ద్వారా నిజాం నిరంకుశ పాలనను, దమన నీతిని ఎండగట్టారని, నిజాం రజాకార్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన స్వతంత్ర సమర యోధుడు అని కొనియాడారు. అలాంటి మహానుభావుడి జన్మదినాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భాష దినోత్సవం గా నిర్వహించడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, ఆయా విభాగాల అధిపతులు, సిబ్బంది హాజరయ్యారు.

## తెలుగు సాహిత్యంలో సాహసోపేతమైన కవి కాళోజి

**నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 9 :**



తెలుగు సాహిత్యంలో అత్యంత సాహసోపేతమైన కవి కాళోజీ అని ప్రముఖ కవి సాహితీవేత్త డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. నల్లగొండలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం కాళోజి జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా ఒక వైతాళికుడు కాళోజి అనే అంశంపై జరిగిన సదస్సులో నారాయణరెడ్డి పాల్గొని మాట్లాడారు. కాళోజి పౌరహక్కుల ఉద్యమంలోనూ, ప్రజా పోరాటాలలో ఆయన ప్రత్యేకంగా పాల్గొన్నారన్నారు. తన కవిత్వం ద్వారా విలువలను చాటి చెప్పారని పేర్కొన్నారు. కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ కె. శ్రీనివాస రాజు మాట్లాడుతూ తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఉద్దేశించి కాళోజీ నారాయణరావు విలువలు తన గొప్పతనం విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి డాక్టర్ భూక్య వీరన్న, కళాశాల గ్రంధపాలకులు డాక్టర్ సుంకరి రాజారామ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

భువనగిరి సెప్టెంబర్ 9 ప్రభాతవార్తతెలంగాణ

ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి పురస్కరించుకొని మంగళవారం జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సాహిత్యం, తెలంగాణ ఆత్మను కాపాడటంలో కాళోజీ పోషించిన కీలక పాత్రను స్మరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి



జగన్మోహన్ ప్రసాద్, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శ్యామ్ సుందర్, డి సెక్షన్స్ సూపరింటెండెంట్ బ్రహ్మయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

గుండాల, సెప్టెంబర్ 9 ప్రభాతవార్తతెలంగాణ

మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో మంగళవారం ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్కూల్ ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కంబాలపల్లి రమేష్ మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తెలంగాణ భాషా, సాహిత్యాలకు ప్రతీక. ఆయన కవిత్వం సామాజిక చైతన్యానికి దారితీసిందన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ విద్యార్థులు స్ఫూర్తి పొందాలన్నారు. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులర్పించారు. తెలుగు భాషా ఉపాధ్యాయులు



మహేశ్వరి, మహేష్, కవితతో పాటు ఉపాధ్యాయులు పృథ్వీ, జోగు సోమయ్య, బైబిజాన్, రాజేందర్, దశరథ పాల్గొన్నారు. విద్యార్థులు కాళోజి సాహిత్యంపై పాటలు, ప్రసంగాలతో కార్యక్రమాన్ని ఆకట్టుకున్నారు.

## ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

### మహనీయుల చరిత్ర ప్రతి విద్యార్థి తెలుసుకోవాలి: ప్రిన్సిపాల్ లీలావతి

బొమ్మలరామారం సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :

ఘనంగా తెలంగాణ భాష దినోత్సవాన్ని, కాళోజి నారాయణరావు జయంతి ఉత్సవాన్ని మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకట లీలావతి మాట్లాడుతూ మహనీయుల చరిత్రలు విద్యార్థుల భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడతాయని వారి చరిత్రలు చదివితే నూతన ఉత్సాహంతో పాటు భవిష్యత్తు మార్గదర్శకాలు ఏర్పాటు చేసుకోవచ్చని ఆమె విద్యార్థులు



సూచించారు ఈ కార్యక్రమంలో లెక్చలర్లు వెంకటేశ్వర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...

## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు



వలిగొండ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై యుగంధర్ గౌడ్ అన్నారు. మంగళవారం రెడ్ల రేపాక గ్రామంలో యువకులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల, దేవాలయాల వద్ద, ప్రజలు సంచరించే ప్రదేశాలలో ధూమపానం, మద్య పానం వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని, బడి గుడి తో సమానమని, బడిలో మద్యం సేవించి నట్లయితే అంత పెద్ద నష్టం ఏదీ ఉండదని, తమ పిల్లల భవిష్యత్తును మీరే నాశనం చేస్తున్నారని, అలాంటి పనులు చేయకుండా చూడాలని, చేసేవారిని బెదిరించాలని, అంతేకాకుండా 100 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## సీఎం సహాయ నిధి.. పేదలకు వరం

ఆంజనేయులు గౌడ్

బీబీనగర్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట అపత్కాలంలో వరం లాంటిదని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన కోలను బాలమణి కి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాది మంది పేద మధ్యతరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండమడుగు మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు, ఉప సర్పంచ్ రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు పెంటపోయిన రాము, మాజీ దేవస్థానం కమిటీ



చైర్మన్ దేశం శ్రీనివాస్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆకుల శేషు హనుమంతరావు, వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, తుమ్మల దర్శన్, భాషబోయిన బాలరాజు, ఎరుకలి రవి గౌడ్, మట్ట లింగం, కోట సత్తయ్య, పెంటబోయిన లక్ష్మయ్య, గంజి రాము, భాస్కర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట మహేష్, ఉపాధ్యక్షులు శివగళ్ళ ధనరాజ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

వలిగొండ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :



మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. అండర్ 17 ఖో ఖో పోటీల్లో బాలికలు మొదటి బహుమతి, అండర్ 17 ఖో ఖో పోటీల్లో బాలురు మొదటి బహుమతి, అండర్ 17 వాలీబాల్ పోటీల్లో బాలికలు మొదటి బహుమతి, అండర్ 17 కబడ్డీ పోటీలో బాలురు ద్వితీయ బహుమతి, అండర్ 14 ఖో ఖో పోటీల్లో బాలికలు ద్వితీయ బహుమతి, రన్నింగ్ 100, 200 పోటీల్లో ఏ లోకేష్ ప్రథమ బహుమతి, ఆర్ మైథిలి 100 మీటర్ రన్నింగ్ పోటీలో ద్వితీయ బహుమతి సాధించగా మంగళవారం ఎంఈఓ భాస్కర్ బహుమతులను అందజేశారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులను ఫిజికల్ డైరెక్టర్ ఐలయ్య, మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బృందం వారిని అభినందించారు.

## కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు

ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:

నిజాం నిరంకుశ పాలనపై కలం ఎక్కుపెట్టిన ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా కాలాన్ని ఆయుధంగా మార్చుకుని తన కవిత్వం, రచనల ద్వారా ప్రజలకు చైతన్యం కల్పించిన మహనీయుడు ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని ఎంపీడీవో రాములు నాయక్ అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజా కవి, పద్మ విభూషణ్ స్వర్గీయ కాళోజీ నారాయణ రావు 111వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమసమాజ నిర్మాణానికి కాళోజీ బాటలు వేసారని, ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం ఊపిరిగా జీవించిన ప్రజాకవి, తెలుగు భాష, ప్రజల అవసరాల కోసం కాళోజీ నిరంతరం కృషి చేశారని, తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తి నింపారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ లోకేశ్వర్ రెడ్డి, ఏపీవో రమేష్, ప్రదీప్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూరు(ఎం)లో ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ

ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:

హైదరాబాద్‌లో భారీ స్థాయి ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో - 2025 ను ఈ నెల 19, 20, 21 తేదీలలో నార్సింగ్ ఓం కన్వెన్షన్ హాల్ నందు ఎడిట్ పాయింట్ ఇండియా, ఫోటో టెక్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సహకారంతో నిర్వహిచబోతున్నారు. మంగళవారం ఈ ఎగ్జిబిషన్ కు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణను ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ఉన్న ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సభ్యులు కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. ఫోటోగ్రాఫర్ల కోసం వర్క్‌షాపులు, సాంకేతిక సెషన్లు, ప్రత్యేక డెమోలు కూడా ఈ ఎక్స్‌పోలో ముఖ్య ఆకర్షణలుగా ఉండనున్నాయి. ఫోటో రంగం అభివృద్ధికి తోడ్పడేలా ప్రతి ఫోటోగ్రాఫర్ ఈ ఎక్స్‌పోలో తప్పనిసరిగా పాల్గొని లాభం పొందాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భోగ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చిల్లా హరిరెడ్డి, కోశాధికారి తునికి దశరథ, మండల అధ్యక్షులు యాస సుభాష్ రెడ్డి, ఎలగందుల మహేష్, ఆత్మకూరు ఫోటోగ్రాఫర్లు గజరాజు కాశీనాథ్, ఉగ్గే నరేష్, వంగరి మహబూషి, రంగ పరశురాములు, చిత్తార్ల అనిల్, వేముల నవీన్, చెరుకు శివాజీ, కోలా అఖిల్ , కట్టెకోల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

మండలంలోని లింగరాజుపల్లి గ్రామానికి చెందిన భూషి లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందింది. వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర సోమిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కెపిఆర్ ఫౌండేషన్ అధినేత, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ.5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఉపాధ్యక్షులు మెట్టు జితేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కావటి స్వామి యాదవ్, ఎర్ర లింగారెడ్డి, యాదవ్ సంఘం అధ్యక్షులు దుర్గం యాదమల్లు, ఎడ్ల యాదిరెడ్డి, ఎడ్ల మల్లెపువ్వు రెడ్డి, ఇంజమూరి బిక్షపతి, మల్లెపల్లి శంకర్, ఎడ్ల కాడి కాశి, దుర్గం ఐలుమల్లు, ఎడ్ల కృష్ణారెడ్డి, బోయిని ఉపేందర్, భూషి మహేష్, భూషి శివ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడులను రద్దు చేయాలి

ఏఐసిటియు.

మిర్యాలగూడ. సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :

కార్మికుల ప్రయోజనాలకు భంగం కలిగించే కేంద్ర లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఏఐసిటియు రాష్ట్ర అధ్యక్షులు తుడుం అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి గ్రామంలో నిర్వహించిన సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం సంఘం అధ్యక్షులు మంద అనుక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అనిల్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల ను వెంటనే రద్దు చేయాలని, కనీస వేతనం 30000 చెల్లించాలని, ఈపీఎఫ్ 15000 రూపాయలు అమలు చేయాలని ఆయన అన్నారు. మున్సిపాలిటీ గ్రామపంచాయతీలో పంచాయతీ కార్మికుల సర్వీస్ ని క్రమ బద్ధీకరించి వారికి 30 వేల రూపాయల వేతనాలు చేయాలన్నారు. విధి నిర్వహణ లో మృతి చెందిన వారికి సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి 30 లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. భవన నిర్మాణ కార్మికులు విధి నిర్వహణలో మరణిస్తే 50 లక్షల రూపాయలు కల్పించాలని, అసంఘటిత రంగ కార్మికుల సమగ్ర రక్షణ చట్టం



రూపొందించి వారికి 10000 పెన్షన్ అందించాలన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలో పనిచేసే పొరుగు సేవల ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు మద్ది కాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవ భాగంలో ఈ నెల 17న జరిగే వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కర్ర దానయ్య, ఎం సి పీఐ(యు) జిల్లా కార్యదర్శి వస్కు ల సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి, ఏఐసీటియు నాయకులు మోహన్ నాయక్, జ్యోతి,శివ, ఆశీర్వాదం, వీరయ్య, కమలమ్మ, ఆదిలక్ష్మి తదితరులున్నారు.

# సమగ్ర మొ గిపురుగుల నివారణ పై అవగాహన

త్రిపురారం. ప్రభాతవార్త:

ప్రస్తుత వాన కాలం సీజన్ లో వివిధ నీటి వనరు కింద సాగు చేసిన వరి పంటలో మొగి పురుగుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన అవసరమని భారతీయ వరి పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ పద్మావతి అన్నారు. మండలంలోని నీలాయిగూడెంలో మంగళవారం కంప సాగర్ కృషి విజ్ఞానకేంద్రం, హైదరాబాదులోని రాజేంద్రనగర్ వరి వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో భారతీయ స్టేట్ బ్యాంకు సౌజన్యంతో నిర్వహించిన నేరుగా వ రి విత్తే సాగు పద్ధతులపై రైతుల సాగు క్షేత్ర సాయి ప్రదర్శన లో వారికి అవగాహన కల్పించారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ కే.చంద్రశేఖర్ మాట్లాడుతూ మొ గి పురుగు నివారణ యాజమాన్యం కొరకు నిదానంగా విడుదల అయ్యే ఫెరామోన్ విధానంపై అవగాహన కల్పించారు. అనంతరం



శాస్త్రవేత్త రాములమ్మ మాట్లాడుతూ చీడపీడల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. నేరుగా వరివిత్తే విధానంలో సాగు చేసే పంటలలో కలుపు, పోషక యాజమాన్యంపై మొగి పురుగుల నివారణకు వాటి తీవ్రతను నివారించేందుకు లింగాకర్షణ బుట్టలు అమర్చుటపై రైతులకు అవగాహన కల్పించారు. స్థానిక ఆదర్శ రైతు కంచి సోమయ్య వ్యవసాయ క్షేత్రంలో డెమో ద్వారా ఈ ప్రదర్శనలు నిర్వహించి రైతులకు వాటి వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో యంగ్ ప్రొఫెషనల్ సుష్మ, అజయ్, సాయి కుమార్, శ్రీ కాంత్, రైతులు పాల్గొన్నారు.

# కాళోజి స్ఫూర్తి ని కొనసాగించాలి

మిర్యాలగూడ. సెప్టెంబర్ 9 ప్రభాతవార్త



అన్యాయాన్ని ఎదిరించిన వాడే నాకు ఆరాధ్యుడన్న ప్రజాకవి కాళోజీ నారాయణ రావు స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలని మిర్యాలగూడ ఎంపీడీవో శేషగిరి శర్మ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరిండెంట్ పి. కరుణాకర్ రావు. సీనియర్ అసిస్టెంట్ జమాల్ పాషా. ఈసీ కళావతి. టిఏలు రేణుక పురుషోత్తం. జూనియర్ అసిస్టెంట్ ఫిరోజ్. సిబ్బంది పృద్వి. నారాయణదాస్ మణికంఠ. శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మిర్యాలగూడ మండలం జప్తి వీరప్పగూడెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు



బోలిశెట్టి భిక్షపతి, తెలుగు ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య యాదవ్ లు మాట్లాడుతూ చదివే సమస్యలకు చక్కని పరిష్కారమన్నారు. మంగళవారం కాళోజీ 111వ జయంతి పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులతో కలిసి నివాళులు అర్పించిన వారు మాట్లాడారు. ఒక్క సిరా చుక్క లక్ష మెదడుల కదలిక, చదవండి, ఆలోచించండి అన్న కాళోజీ మాటలు అక్షర సత్యాలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మాధవి, శ్రీనివాస రెడ్డి, జలరాం, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మిర్యాలగూడ పట్టణంలోని రవీంద్ర భారతి హై స్కూల్లో కాళోజి నారాయణరావు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కందుల మధుసూదన్ రెడ్డి. బీటీ జేఏసీ కన్వీనర్ మురళి యాదవ్. జయరాజు.ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# బడుల భాషను బతికించుకుందాం..

:కస్తూరిప్రభాకర్

మిర్యాలగూడ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

బడుల్లో సహజంగా మాట్లాడుకునే భాషను , తెలుగు మాధ్యమాన్ని కనుమరుగు చేసి విద్యార్థి లోకాన్ని భవిష్యత్ తరాలని అంధకారంలో ముంచుతున్నారని ,తెలంగాణ భాషా దినోత్సవం కాళోజీ 111వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ హైస్కూల్లో యాద్గర్ పల్లి కాంప్లెక్స్ ల లో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో తెలంగాణ విద్యా వికాస వేదిక కన్వీనర్ మరో గ్రంథాలయ ఉద్యమ ప్రచారకులు కస్తూరి ప్రభాకర్ అన్నారు. మండల విద్యాధికారి బాలు నాయక్.కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి మంగ్యా నాయక్, వెంకట్ రెడ్డిలు కాళోజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువలే విద్యార్థులని, మానవీయులుగా మారుస్తుందని, అతరగతి గది నివారించడానికి నిత్యం బాల సాహిత్యాన్ని చదివించే ఒక ప్రక్రియను తెలుగు భాషను తెలంగాణ భాషా దినోత్సవ స్ఫూర్తితో కాపాడుకోవాలన్నారు. మరో గ్రంథాలయ ఉద్యమంలో భాగంగా బడి బడిలో గ్రంథాలయం రీడింగ్ కార్నర్ ఏర్పాటు చేస్తూ పిల్లల్లో సృజనాత్మకతను పెంచాలని కృషి చేస్తున్న ప్రభాకర్ ను ఎంఈఓ బాలు నాయక్, ఇతర ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు.






# రేబిస్ వ్యాధి నివారణకు విద్యార్థులకు అవగాహన

త్రిపురారం.ప్రభాతవార్త:



కుక్క కాటు వల్ల సోకే రెబిస్ వ్యాధి నివారణ పై అవగాహనతో కూడిన అప్రమత్తత అవసరమని మండల పశువైద్యాధికారి చందూరి నాగేంద్ర అన్నారు. రేబిస్ వ్యాధి నియంత్రణ అవగాహనపై మంగళవారం మండల కేంద్రంతోపాటు పెద్దదేవులపల్లి, బాబు సాయి పేట, కంపా సాగర్ తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు గ్రామాలలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ వీధి, పెంపుడు కుక్కల కు విధిగా టీకాలు వేయించాలని, కుక్క కాటుకు గురైన వ్యక్తులు వెంటనే వైద్యుల సూచన మే రకు ఐదు దోసుల ర్యాబిస్ టీకాలు తప్పకుండా వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కోడి రెక్క రాజేందర్, అద్దంకి వరంధాములు, నూనె నిరంజన్, మెం దే ఝాన్సీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

మిర్యాలగూడ డి.ఎస్.పి

మిర్యాలగూడ. సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:



శారీరక దారుఢ్యాం తో పాటు స్నేహ సంబంధాలు పెంపొందించుకునే క్రీడల పట్ల విద్యార్థి దశలోనే ఆసక్తిని చూపాలని మిర్యాలగూడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి రాజశేఖర్ రాజు అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం అవంతిపురం గిరిజన గురుకుల పాఠశాలలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడలను ఆయన జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి దగ్గుబాటి విమల తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో పలు క్రీడాంశాల్లో క్రీడల పట్ల దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు అండర్ 14,17 విభాగాలలో పలు క్రీడలు నిర్వహిస్తున్నందున వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందిస్తున్న ప్రోత్సాహాన్ని అందుకొని గెలుపు ఓటములను సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తితో తమ ప్రతిభను చాటాలన్నారు. జిల్లాలోని మొదటిసారిగా మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న ఎస్ జి ఎఫ్ క్రీడా నిర్వాహానను ఆయనఅభినందించారు. అనంతరం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి విమల మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయి క్రీడలను మొదటిసారిగా ఇక్కడ నిర్వహించడం అభినందనీయమని అందుకు సహకరించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు అభినందనలు తెలిపారు. ఎంఈఓ లా వూరి బాలు నాయక్ మాట్లాడుతూ వివిధ క్రీడాంశాల్లో నిర్వహిస్తున్న టోర్నమెంట్ కు విచ్చేసిన క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడలను ఆడి చక్కని ప్రతిభ ప్రదర్శించాలన్నారు. ఎస్ జి ఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ శోభారాణి మాట్లాడుతూ క్రీడల నిర్వహణకు స్థలాన్ని ఇచ్చి ప్రోత్సహించిన పాఠశాల ప్రిన్సిపాల్ జానునాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎస్ సురేష్ కుమార్, ఆలగడప మట్టి మనిషి వేనేపల్లి పాండురంగరావు. పలు మండలాల విద్యాధికారులు బాలాజీ నాయక్, లక్ష్మణ్ నాయక్, వెంకటమ్మ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పి. సైదులు, కే.మనోహరి, వెంకటయ్య, షాహిద్, యుగంధర్ రెడ్డి రవీందర్, అరుణమ్మ,ఇందిర, సావిత్రి, నాగలక్ష్మి, అనిల్, జోజి. భీమ్ తదితరున్నారు.

## న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలి

**హుజుర్‌నగర్ క్రైమ్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**

న్యాయవాదుల రక్షణ కొరకు కొత్త రక్షణ చట్టాన్ని రూపొందించి వెంటనే అమలు చేయాలని పలువురు న్యాయవాదులు డిమాండ్ చేశారు. జీడిమెట్ల కు చెందిన న్యాయవాది బండారు సురేష్ బాబు పై కొందరు దుండగులు దాడి చేసి గాయపరిచిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ అందుకు నిరసనగా హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం తమ విధులను బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే రూపొందించి అమలు పరచినట్లయితే దేశవ్యాప్తంగా న్యాయవాదులు ఉద్యమించి ప్రభుత్వాలను స్తంభింప చేస్తామని హెచ్చరించారు. వృత్తి ధర్మంలో భాగంగా తమ వద్దకు వచ్చిన కక్షిదారుల తరఫున చట్టపరంగా కేసులను వాదిస్తూ చట్టానికి లోబడి పని చేస్తున్న న్యాయవాదులపై ప్రతివాద కక్షిదారులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని భౌతిక దాడులకు పాల్పడటం దౌర్జన్యాలు చేయటం బెదిరించటం న్యాయ వ్యవస్థకే గొడ్డలి పెట్టన్నారు. తమ విధుల బహిష్కరణ కు సహకరించాలని కోరుతూ బార్ అసోసియేషన్ చేసిన తీర్మాన కాపీలను రెండవ అదనపు జిల్లా



న్యాయమూర్తి లక్ష్మీ శారద, సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి చనగాని యాదగిరి, ఉపాధ్యక్షుడు జక్కుల నాగేశ్వరరావు, అధికారప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, న్యాయవాదులు ధూళిపాల శ్రీనివాసరావు, ఎం ఎస్ రాఘవరావు, ఉప్పల గోపాలకృష్ణమూర్తి, ఉదారి యాదగిరి, పాలేటి శ్రీనివాసరావు, రమణారెడ్డి, రామ లక్ష్మారెడ్డి, సైదా హుస్సేన్, రామినేని వెంకటేష్, చక్రాల వెంకటేశ్వర్లు, బానోతు శ్రీను నాయక్, గుగులోతు వెంకటేష్ నాయక్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి,మాదక ద్రవ్యాలకు యువత స్వస్తి పలకాలి

**హుజూర్‌నగర్ టౌన్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**

గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు యువత స్వస్తి పలికి అభివృద్ధి వైపు పయనించాలని డివైఎఫ్ఐ పట్టణ అధ్య క్షుడు మీసాల వీరబాబు అన్నారు. మాదక ద్రవ్యాల ను నిర్మూలన, బెట్టింగ్ యాప్ లకు దూరంగా ఉండాలి అనే నినాదాలతో సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికలను మంగళవారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ ) హుజుర్ నగర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ నాగార్జునరెడ్డి ఏరియా హాస్పిటల్ లో డాక్టర్ రవి కుమార్ లతో ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా మీసాల వీర బాబు మాట్లాడుతూ హైదరాబాద్ నగర పరిధిలో చర్లపల్లి ఇండస్ట్రియల్ ప్రాంతం లో డ్రగ్స్ ముఠా బయటపడి దాదాపు 12 వేల కోట్ల విలువ గల ప్రమా దకరమైన డ్రగ్స్ దొరికాయ ని ఈ కేసు విషయంలో 13 మందిపై కేసు నమోదు చేశారన్నారు. ఈ డ్రగ్స్ రాకెట్ నిందితులందరినీ పూర్తిస్థాయిలో విచారించి కఠినంగా శిక్షించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యువత డ్రగ్స్, మద్యం గంజాయి కి బానిసలు కావద్దని కోరారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమాలు ప్రభుత్వం పాఠశాలలు కళాశాలలో నిర్వహించి ప్రజలను, విద్యార్థులను, యువతను చైతన్యం చేయాలని తెలిపారు, రాష్ట్రంలో అనేక నేరాలకు ఘోరాలకు కార ణం అవుతున్న డ్రగ్స్ ను నిర్మూలించడంతో పాటు బెట్టింగ్ యాప్ లపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు తెలంగాణ రాష్ట్రంను ను డ్రగ్స్ రహితంగా మార్చాల ని కోరారు. ఈ కార్యక్రమం లో పట్టణ ఉపాధ్యక్షులు రామాల అనిల్, నక్కినబోయిన శంకర్, కె. సాయి, తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా కాళోజి జయంతి

**నేరేడుచర్ల, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**



ఉద్యమాల ప్రతిధ్వని కాళోజి నారాయణ రావు జయంతి ని మంగళవారం నేరేడుచర్ల లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ హుజూర్ నగర్ డివిజన్ కార్యదర్శి వాసపల్లయ్య, పి వై ఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, ఏ ఐ పి కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు అంబటి బిక్షం, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, నియోజకవర్గ నాయకులు సందే సత్తెమ్మ, ఆనంద్ దేవయ్య లక్ష్మయ్య మల్లేశ్వరి నరసమ్మ మంగమ్మ చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా కవి కాళోజీ ఆశయాలను అమలు చేయాలి

**మేళ్లచెరువు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి కార్యక్రమాలలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ ప్రజాకవి కాళోజీ ఆశయాలను అమలు చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయంలో, మండలంలోని అన్ని గ్రామాలలో గల గ్రామ పంచాయితీ కార్యాలయాలలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కాళోజీ జయంతి కార్యక్రమాలను శ్రద్ధగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశపు పవన్‌కుమార్, షేక్ మోసిన్, గురవారెడ్డి, ఉపేందర్, నాగేందర్‌బాబు, రషీదు, రామకృష్ణ, సునిత, వెంకటేశ్వర్లు , శ్యాంకుమార్, దీప్తి, రాజశేఖర్‌రెడ్డితో పాటు మండల పరిషత్ సిబ్బంది, గ్రామ పంచాయితీల సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ తెలుగు భాషా దినోత్సవ సంబరాలు

**హుజూర్‌నగర్ టౌన్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**



హుజూర్‌నగర్ పట్టణం లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో తెలంగాణ తెలుగు భాషాదినోత్సవ సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ కవి కాళోజి నారాయ ణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నిర్వహించిన సాంస్క ృతిక ప్రదర్శనలు, నృత్యాలు అందర్నీ అలరించాయి. అనంతరం పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోసాని వెంకట రమణారావు, డీన్ ప్రేమ్ సాగర్, శ్రీనివాసరెడ్డి, నాగకన్య సంధ్య, ఉపాధ్యాయు లు, బి విజయ కుమార్ రమాదేవి రమణ, మోనిక, ఇతర ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

**గరిడేపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని వార్డులను, ఫార్మసీలను ఆయన పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను రోజువారి రిజిస్టర్ ను, డెలివరీ వివరాలను, గర్భిణీల రిజిస్టర్ ను ఆయన పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో కాన్పులను ప్రోత్సహించాలని, ఫార్మసీ రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆయన ఆదేశించారు. జాతీయ కార్యక్రమాలకు సంబంధించిన లక్ష్యాలను ఆయన అడిగి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి నరేష్, సూపర్వైజర్ వెంకటరమణ, స్టాఫ్ నర్స్ యశోద, ఫార్మసిస్ట్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మట్టపల్లి హుండీ ఆదాయం లెక్కింపు

**మఠంపల్లి. సెప్టెంబర్09 ప్రభాతవార్త:**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం మంగళవారం లెక్కించారు. దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి టి వెంకట చలపతి ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావ్, విజయ్‌కుమార్, ఆలయ కార్యనిర్వాహణాధికారి సిరికొండనవీన్ పర్యవేక్షణలో హుండీలెక్కింపు జరిగింది. 116 రోజులకు గాను వివిధ హుండీల ద్వారా భక్తులు స్వామివారికి కానుకల రూపంలో 21 లక్షల 40 వేల 40 రూపాయలు సమర్పించినట్లు వారు తెలిపారు. ఉండి లెక్కింపులో శ్రీ సాయి సేవా సంఘం సభ్యులు అర్చకులు భక్తులు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు సాధికారిత సాధించాలి

**మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి**

**నేరేడుచర్ల సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**

మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలని వినియోగించుకొని సాధికారితసాధించాలని నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి అన్నారు, మంగళవారం నేరేడుచర్ల మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా 99 వ రోజు మంగళవారం పురపాలక సంఘ కార్యాలయం నందు స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేళాలో భాగంగా 6 స్టాల్స్ ఏర్పాటు చేసిస్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన స్వీట్లు, పచ్చళ్లు, పిండి వంటలను పరిశీలించి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులు అందరూ బ్యాంకు లింకేజీ , శ్రీనిధి , వీధి వ్యాపార ల రుణాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలని సూచించారు, తడి చెత్త పొడి చెత్త మీద, ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం డెంగ్యూ మలేరియాపై అవగాహన అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి ,ఆర్ ఓ జి.శ్రీనివాస రావు , డిఎంసి వసంత్ , మెప్మా సీఓవెంకన్న , కార్యాలయ, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, సమ భావన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామివారికి పంచామృతాభిషేకం

**హుజూర్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీఆది వరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రంలో క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి అర్చకులు పంచామృత అభిషేకము మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారికి 108 తమలపాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ముఖ్, ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్. వేముల నరసింహారావు. కోలా కృష్ణ ప్రసాద్. పెనుబేల్లి హనుమంతరావు. మేరిగా కవిత, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, మంచాల శ్రీధర్, కొత్త ప్రవీణ్ కుమార్ గుప్తా, పాణిచరణ్, లాల్ సింగ్, సురభి సైదులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మిక సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక

**ఆలేరు సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**

ఆలేరు మండల కల్లుగీత కార్మిక నూతన కమిటీని మంగళవారం కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోలగాని జయరాములు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం 10 వ మండల మహాసభను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కల్లుగీత కార్మికులు వృత్తిలో అనేక సమస్యలతో సతమతమవుతున్నారని వారిని సంకటితం చేసి చైతన్యపరిచి వారి సమస్యలపై ఉద్యమాలు నిర్మించాల్సిన బాధ్యత నూతన మండల కమిటీ పై ఉందని అన్నారు. పదవులు అనేటివి బాధ్యత తప్ప అలంకారం కాదని బాధ్యతలు సక్రమంగా నివర్తించాలని అన్నారు. గీత కార్మిక సంఘం మండల గౌరవ అధ్యక్షునిగా



మిట్ట శంకరయ్య, అధ్యక్షునిగా కోర కొప్పుల కిష్టయ్య, మండల ప్రధాన కార్యదర్శిగా దుంపటి వెంకటేష్ ,ఆఫీస్ బేరర్లుగా సూరగాని సత్య రాజయ్య, పూజారి కుమారస్వామి, నల్ల మాస తులసయ్య ,మాటూరి కృష్ణమూర్తి బండి రాములు, దూసరి మురళీధర్ ,డొంకేర మహేష్, దంతూరి వెంకటేష్ ,కొంత కృష్ణమూర్తి ,బండి నరేందర్, దూడల శ్రీనివాస్ ,గద్దమీది సత్తయ్య, భీమగాని నరసయ్య, ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కోటగిరి బాలరాజు, తండా మధు, తండా ఉప్పలయ్య, నామాల కృష్ణమూర్తి, జనగాని మల్లేశం, సూరగాని సురేష్, బైరి మహేందర్, గద్దమీది సాయి నాథ్ లు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు 25 బెంచీల బహుకరణ

**తుర్కపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఎల్ టి ఆర్ లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో సంస్థ ఎండి లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి 25 బెంచీలను బహుకరించారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బీనారపు లావణ్య కనకయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించడం అభినందనీయమని అన్నారు .అనంతరం దాతను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొంపెల్లి శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి నవీన్, గ్రామస్తులు బచ్చలి గోపి, జహంగీర్, బిక్షపతి పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా కాళోజీ జయంతి

**అనంతగిరి సెప్టెంబర్ 09 ప్రభాతవార్త:**



మండల తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ప్రముఖ కవి,స్వాతంత్ర్య సమరయోధుడు,ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ హిమబిందు ప్రజాకవి కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం వారు మాట్లాడుతూ కాళోజీ తెలంగాణ రాష్ట్ర సాధనలో విశేష పాత్ర పోషించారు.ఆయన రచనలు సామాజిక చైతన్యానికి మార్గదర్శకాలు.ఆయన స్ఫూర్తితో మనమంతా తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్,ఆర్ ఐ వెంకటనగేష్, జూ అసిస్టెంట్ మాధవి,ధరణి ఆపరేటర్ గణేష్,అటెండర్స్ అరుణ, మధార్ బి తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం ఎగబడ్డ రైతులు

**నడిగూడెం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**

స్థానిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ముందు రైతులు మంగళవారం తెల్లవారుజామున క్యూ కట్టారు. యూరియా వచ్చిందని తెలియగానే బారులు తీరారు.యూరియా కోసం రైతులు ఎగబడ్డారు. దీంతో పోలీసుల పహారాలో యూరియా పంపిణీ చేశారు. సమస్యలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. రైతుకు ఒక యూరియా బస్తా అందజేశారు. మండలంలోని 15 గ్రామాల నుంచి రైతులు సహకార సంఘం వద్దకు చేరుకొని యూరియా కోసం నిరీక్షించారు. ప్రధాన రహదారి రైతులతో నిండిపోయింది.పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రభుత్వము రైతులకు సరిపడా యూరియా అందజేయాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు.పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

## గంధ మల్ల లో చెక్ డ్యాం ను నిర్మించాలి

**తుర్కపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో చెక్ డ్యాం ను నిర్మించాలని బిజెపి రాష్ట్ర నాయకులు సుర్వి శ్రీనివాస్ అన్నారు మంగళవారం తుర్కపల్లి మండల ప్రభాస్ యోజన కార్యక్రమాన్ని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇటీవల భారీ వర్షం నీటి ప్రవాహంతో కొట్టుకపోయిన ఎస్సీ కాలనీలోని పెద్దబాయి చెక్ డ్యాం ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు కొట్టు పైన చెక్ డ్యామ్ ఇప్పటివరకు ఏ అధికారులు సందర్శించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. చెక్ డ్యాం కింద సుమారు 50 కుటుంబాలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, చేతికి వచ్చిన పంట కళ్ళముందే నష్టపోతున్నారని ఈ చెక్ డ్యాం ను వెంటనే పునర్నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్ ,ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ ,మండల ప్రధాన కార్యదర్శులు బీనారం కనకయ్య, ఏదుముళ్ళ ఆంజనేయులు, సీనియర్ నాయకులు జక్కుల వెంకటేష్, బూత్ అధ్యక్షుడు భిన్నారపు నర్సింలు, బోళ్ల జహంగీర్, నాగరాజు పాల్గొన్నారు.

## నేర్చుకున్న అంశాలు అమలు చేయాలి

**నడిగూడెం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**



నడిగూడెం మండలం కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం ప్రాథమిక పాఠశాలల కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి భాజ ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు డిజిటల్ లెర్నింగ్ పైన శిక్షణను ఉపాధ్యాయులు నేర్చుకొని పాఠశాలలో బోధించాలని సూచించారు.ఆర్పీలుగా శ్రీనివాసు సురేష్ చంద్రారెడ్డి లు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రకళ ,కరుణ ,స్వరూప,కవిత,రవీందర్ రెడ్డి ,శ్రీనివాస్, ఉపేందర్, కోటిలింగం, గోపయ్య ,సీఆర్పీలు నందిగామ రామారావు, గురుస్వామి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ఎస్ లో చేరిక

**నేరేడుచర్ల సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**

నేరేడుచర్ల మండలంబక్కయ్య గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు , గడ్డిపల్లి సహకార సంఘం మాజీ చైర్మన్ ముత్తినేని వెంకరామయ్య మంగళవారం బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమం లో కర్ణం అరవింద్, శానం నరేష్, శానం సంపత్, శానం లక్ష్మయ్య, శానం కిరణ్, లోడంగి అన్వేష్, శానం లింగయ్య, మేడిశెట్టి మల్లేష్, కీత వెంకటేశ్వర్లు, కోన జానకిరాములు గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఫోటో ట్రేడ్ ఎక్స్పో ను విజయవంతం చేయాలి

**తుర్కపల్లి,సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**



ఈనెల 19,20,21 తేదీల్లో హైదరాబాదులో నిర్వహిస్తున్న ఫోటో ట్రేడ్ ఎక్స్పో ను విజయవంతం చేయాలని ఫోటోగ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి జిల్లా నుండి అధిక సంఖ్యలో ఫోటో, వీడియోగ్రాఫర్స్ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్ల హరిరెడ్డి,జిల్లా కోశాధికారి తునికి దశరథ, రాష్ట్ర ఉపాధ్యక్షులు యామల ఉప్పలరెడ్డి,రాష్ట్ర సహాయ కార్యదర్శి చిలువేరు ప్రవీణ్,తుర్కపల్లి మండల అధ్యక్షుడు ధ్యాన బోయిన రమేష్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఏషాల శారద,జిల్లా గౌరవ సలహాదారుడు ఏషాల కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల రమేష్,జిల్లా కార్యదర్శి పసుల సత్యనారాయణ,మండల ప్రధాన కార్యదర్శి కసర బోయిన నాగరాజు, చందర్ నాయక్,కొండల్,పపోజు సురేందర్‌చారి,సిద్దంకి మహేష్, ఆకుల శ్రీనివాస్ ధ్యాన బోయిన నరసింహా పాల్గొన్నారు.

## గ్రామ పాలనాధికారుల నియామకం

**ఆలేరు, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**



రెవిన్యూ శాఖలో నూతనంగా గ్రామ పాలన అధికారులు నియమించబడ్డారు.ఆలేరు మండలానికి ఐదుగురిని కేటాయించారు.కొలనుపాక నరసింహారెడ్డి,ఆలేరు కు శ్రీనివాస్,టంగుటూరు కు జహంగీర్,కొల్లూరు యాదయ్య లను నియమించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆంజనేయులు జైనింగ్ పత్రాలను అందజేశారు.

## యువకుల మధ్య ఘర్షణ నలుగురిపై కేసు నమోదు

**కోదాడ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**

మద్యం మత్తులో యువకుల మధ్య తలెత్తిన ఘర్షణలో ఇరువురికి గాయాలు కావడంతో, నలుగురిని రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన సోమవారం అర్ధరాత్రి మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సోమపంగు ప్రసాద్ , తొగర్రాయి గ్రామానికి చెందిన కొండపల్లి రాజేష్, కొండపల్లి రాకేష్ మరియు తిరుపతయ్య లు గ్రామంలోని ప్రధాన రహదారిపై మద్యం తాగుతూ రోడ్డుమీద ఉన్న గుడిబండ గ్రామానికి చెందిన కలకొండ గోపి, సంపంగి జీవన్ అనువారితో గొడవపడి కత్తితో దాడి చేయగా కలకొండ గోపి పొట్ట మీద, జీవన్ కు గాయాలు అయినట్లు తెలిపారు. కలకొండ గోపి ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై సైహెచ్ గోపాల్ రెడ్డి తెలిపారు.

## అర్వపల్లి జంక్షన్ లోని గణనాధుని లడ్డుని దక్కించుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 09:(ప్రభాత వార్త )*

జాజిరెడ్డిగూడెం మండల కేంద్రం అర్వపల్లి జంక్షన్లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుని లడ్డును ఒక లక్ష తొంబై ఒక రూపాయలకు జిల్లా కాంగ్రెస్ నాయకులు గుడిపెల్లి మధుకర్ రెడ్డి గారు దక్కించుకొన్నారు. ఈ సందర్భంగా లడ్డు విజేతలను అదే విధంగా పూజలకు సహకారం అందించిన ప్రతి ఒక్కరిని కమిటీ సభ్యులతో కలిసి జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వేల్పుల రమేష్ ముదిరాజ్ సన్మానించారు. డప్పు వాయిద్యాలతో ఆట పాటలతో గణనాధుని శోభయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసియస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి, టీ జలందర్, వినయ్, సాయిని మనోహార్,.రవి,.సిర్పి మధు రామ్, సాయి, సంపత్, భక్తులు పాల్గొన్నారు.



సూర్యాపేట వార్త



## కాలోజి నారాయణరావు తన కవితలతో ప్రజలను ప్రభావితం చేశారు

*సూర్యాపేట, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:*

ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా పోలీసు కార్యాలయం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు ఘటించడం జరిగినది. కాలోజి నారాయణరావు గారు తన కవితలతో ప్రజలను ప్రభావితం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం నందు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు ,వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయికుమార్ అడ్మిన్ ఆర్ఎస్ఐ అశోక్ ,సిసిసి సిబ్బంది ఏఆర్ఎస్ఐ లు పాల్గొన్నారు.కానిస్టేబుల్ కి మనోధైర్యం కల్పించిన ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు,విధుల నిర్వహణలో గాయాలైన కోదాడ పట్టణ కానిస్టేబుల్ నరేష్ ను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నరసింహ. పరామర్శించి అతని అవసరాల దృష్ట్యా ఆర్థిక సాయం అందించడం జరిగినది. విధుల నిర్వహణలో ధైర్యంగా ఉండాలని ఎలాంటి అవాంతరాలు వచ్చిన పోలీసు సిబ్బందికి జిల్లా పోలీస్ అండగా ఉంటుంది అని తెలిపారు అదనపు ఎస్పి లు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, మంజు భార్గవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీస్ సంఘం అధ్యక్షులు రాంచందర్ గౌడ్, ఆర్ఎస్ఐలు అశోక్, సాయిరాం, కానిస్టేబుల్స్ కొండలు, సుధాకర్ ఉన్నారు.



## ప్రజా ఉద్యమాల ప్రతిధ్వని కాళోజి

*తుంగతుర్తి. సెప్టెంబర్ 9. ప్రభాత వార్త*



పుట్టుక నీది.. చావు నీది.. బ్రతుకంతా సమాజానిది అని చాటిన మహనీయుడు కాళోజీ నారాయణ రావు అని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కొనియాడారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలోప్రజా కవి కాళోజి జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల . మన భాష. మనయాస ను తన కలం ద్వారా ప్రజలకు చైతన్యాన్ని నింపిన మహనీయుడు కాళోజీ అని అన్నారు. నిజాం నిరంకుశంత్వానికి వ్యతిరేకంగా పోరాడిన వీరుడు కాళోజి నారాయణ రావు అని కొనియాడారు. వారి యొక్క త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియ చెప్పాల్సిన బాధ్యత మనందరిమీద ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ జిల్లానాయకులు గుండగాని రాములుగౌడ్ ,మండల నాయకులు తునికి సాయిలు, గోపగాని శ్రీనివాస్, నల్లబెల్లి వెంకటేష్, వీరునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం పేరిట లక్ష కోట్ల రూపాయలు దోచుకున్నారు

.తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.

*సూర్యాపేట, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త*



:కాళేశ్వరం పేరిట లక్ష కోట్ల రూపాయలు దోచుకున్నారని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని ఆయన నివాసంలో పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ గత వారం పది రోజులుగా కాళేశ్వరానికి సంబంధించిన అవినీతి రాష్ట్ర ప్రజల ముందుకు వచ్చిందని, అసెంబ్లీలో చర్చించి దానిపై సిబిఐ విచారణకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. సిబిఐ ఎంక్వైరీ వేస్తే బిఆర్ఎస్ నాయకులు ఎందుకు భయపడుతున్నారు. గుమ్మడికాయ దొంగలు అంటే భుజాలు తడుముకున్నట్టు ఒక్కొక్క నాయకుడు వేరే వేరే రీతుల్లో మాట్లాడుతున్నారు. కేటీఆర్,హరీష్ రావు,ముఖ్యంగా జగదీష్ రెడ్డి మీరు సూటిగా చెప్పండి.ఈ ప్రాంతానికి వస్తున్న నీళ్ల కాళేశ్వరం నుంచి వస్తున్నాయా.లేక ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి వస్తున్నాయా.అసలు వాస్తవం చెప్పాలన్నారు.కాళేశ్వరం పేరిట లక్ష కోట్ల రూపాయలు దోచుకున్నారు. కానిఆ లక్ష కోట్లతో రాష్ట్రానికి ఒక గుదిబండ తప్ప మరేం దక్కలేదు. వడ్డీ ఖర్చులకే 6,7 వేల కోట్లు చెల్లించాల్సి రావడం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మరింత కష్టాల్లోకి నెట్టింది.కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలోనే పోచంపాడు నుంచి కాలువల ద్వారా ఈ ప్రాంతానికి నీళ్లు వచ్చిన వాస్తవాన్ని జగదీష్ రెడ్డి గమనించాలి.కాళేశ్వరం లేకుండానే అప్పట్లో పంటలు పండించాం.ఈరోజు కాళేశ్వరం పేరిట అవినీతి చేసి రాష్ట్రాన్ని అప్పుల బారిన పడేసిన దోషులను వారు ఎవ్వరైనా కావచ్చు. కేసీఆర్,హరీష్ రావు,ఈటల రాజేందర్ అయినా కచ్చితంగా శిక్షి ంచాల్సిందే అని మేము డిమాండ్ చేస్తున్నామన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన ఆర్యవైశ్యులకు అన్ని పార్టీలు సీట్లు కేటాయించాలి

*తుంగతుర్తి. సెప్టెంబర్ 9 ప్రభాత వార్త*



ఎన్నికల్లో జనాభా ప్రాతిపదిక న వైశ్యులకు అన్ని రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించాలని జిల్లా వైశ్య సంఘం ఉపాధ్యక్షులు తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు . మంగళవారంతుంగతుర్తిలోని గాంధీ విగ్రహం వద్ద నుంచి వివిధ మండలాల వైశ్య సంఘం నాయకులతో కలిసి వాహనాల్లో హైదరాబాద్ లో కాచం సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగే దీక్షకు బయలుదేరి మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు అన్ని పార్టీలు స్థానిక ఎన్నికలలోఆకాశాన్ని కల్పించాలని కోరారు. ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో రాణించడానికి ముందంజలో ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమం లో ఈగ నాగన్న,మహంకాళి వెంకటేశ్వర్లు,రాజలింగం,ఈగ లక్ష్మయ్య,బండారు దయాకర్, కేదారి, బ్రమ్మ దేవర బిక్షం, బ్రమాదేవర శ్రీను, గుమ్మడివెల్లి సోమయ్య,ఒరుగంటి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలకు మాతృమూర్తి భౌతిక కాయం అందజేయడం హర్షణీయం

తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:*

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు కృష్ణ మాతృమూర్తి బంటు బుచ్చమ్మ చనిపోవడం కుటుంబానికి తీరనిలోటని, తన మాతృమూర్తి భౌతిక గాయాన్ని సూర్యాపేట మెడికల్ కళాశాలకు అందించడం అభినందించదగ్గ విషయమని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇటీవల మరణించిన బంటు కృష్ణ మాతృమూర్తి బంటు బుచ్చమ్మ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి రమేష్ రెడ్డి తదితరులు నివాళులర్పించారు. బంటు కృష్ణ ను, ఆయన మాట్లాడుతూ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ మరణానంతరం కూడా తన భౌతిక కాయం వైద్య విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఒక ప్రగతికరమైన ఆలోచనతో ముందుకు పోవడం



ప్రతి వారికి ఆదర్శనీయమన్నారు. బంటు బుచ్చమ్మ చిన్నతనం నుండి ఎన్నో కష్టాలు పడుతూ ఒక కూలి మేస్త్రిగా తన భర్త బంటు సైదులు సహకారంతో తన కుమారుడు కృష్ణను ఉన్నత చదువులు చదివించి జర్నలిజంలో డాక్టరేట్ తో పాటు సూర్యాపేట జిల్లాకే కాకుండా ఇతరులకు ఆదర్శంగా బంగారు పతకాని సాధించి అరుదైన ఘనతను సాధించే విధంగా తీర్చిదిద్దిన బంటు బుచ్చమ్మ చనిపోవడం ఆ కుటుంబానికి తీరని లోటన్నారు. ఇంకా పటేల్ రమేష్ రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు నిమ్మల వెంకన్న, వెలుగు వెంకన్న, తండు శ్రీనివాస్, యాట ఉపేందర్, పిల్లల రమేష్ నాయుడు తదితరులు ఉన్నారు.

## జర్నలిస్ట్ డాక్టర్ కృష్ణను పరామర్శించిన యూనివర్సిటీ మిత్రులు

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త: తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఇండియన్ జర్నలిస్ట్స్ ఇండి యన్) సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి, సీనియర్ జర్నలిస్ట్, న్యాయవాది డాక్టర్ కృష్ణ బంటు మాతృమూర్తి బంటు బుచ్చమ్మ ఈనెల 3వ తారీఖున మరణించారు.



ఉస్మానియా యూనివర్సిటీ, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ, ఎంఫిల్, పీహెచ్డీ క్లాస్మేట్స్ మంగళవారం సూర్యాపేటకు వచ్చి శ్రీరామ్ నగర్ లో గల తమ మిత్రుడు బంటు కృష్ణ ను,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బంటు బుచ్చమ్మ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. యూనివర్సిటీలో చదివిన నాటి జ్ఞాపకాలను, మధురానుభూతులను, కష్టనష్టాలను, బంటు కృష్ణతో కల తమ అనుబంధాలను నెమరు వేసుకొని గుర్తు చేసుకున్నారు. జర్నలిజంలో పీజీ, ఎంఫిల్, పిహెచ్డి చదివి ప్రస్తుతం వివిధ వృత్తులలో స్థిరపడ్డ హైకోర్టు న్యాయవాదులు పండ్ల నాగరాజు గౌడ్, డాక్టర్ మారగాని శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు కట్కూరి రామిరెడ్డి, గుండు నాగరాజు గౌడ్, తండు వెంకన్న గౌడ్, కొమ్ము గాని రామచంద్ర గౌడ్, తదితరులు.

## ఘనంగా కాళోజి గారి జయంతి

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్09:(ప్రభాత వార్త )*

తెలంగాణ పోరుషంను సమస్త ప్రజానీకంకు పుట్టుక నీది చావు నీదికానీ బ్రతుకంత దేశానిది అని తన రచనలతో తెలంగాణ యాసను బాషను వెలిగెత్తి యువతరాన్ని మేలుకొల్పిన ప్రజకవి కాళోజీ నారాయణరావు గారి జయంతిని జాజిరెడ్డిగూడెం కొమ్మాల గ్రామ పంచాయతీ ఆఫీస్ లో ఎంపీడీఓ గోపి గారి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ గారు మాట్లాడుతూ కాళోజీ గారు గొప్ప ప్రజాకవి అని అతని జయంతిని తెలుగు బాషా దినోత్సవముగా జరుపుకోవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అతని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పియస్ నారాయణ మూర్తి ఎంపీడబ్లుయస్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

**చౌటుప్పల్, సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త):**

మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేపట్టిన వందరోజుల అభివృద్ధి ప్రణాళిక విజయవంతమైనట్లుగా చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుప్తా వెంకట రామ్ రెడ్డి తెలిపారు.100 రోజుల కార్యక్రమంలో భాగంగా చివరి రోజైన మంగళవారం విజయోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ పారిశుధ్య కార్మికులుగా ఎంపికైన బెస్ట్ వర్కర్ అవార్డు ను గుడ్డేటి పారిజాత, దుబ్బాక అంజయ్య, ఉబ్బు నరసింహ, ఎర్ర యాదయ్య లకు కమిషనర్ చేతుల మీదుగా బెస్ట్ వర్కర్ అవార్డులను, సన్మాన పత్రాన్ని బహుకరించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులుగా మీరు చేస్తున్న సేవలు చౌటుప్పల్ పట్టణానికి విలువ కట్టలేనివని, ఇదేవిధంగా కష్టపడి పని చేస్తూ స్వచ్ఛ



సర్వేక్షన్ 2026 అవార్డును చౌటుప్పల్ కు తీసుకురావాలని కోరారు. వందరోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్క పారిశుధ్య కార్మికుడికి వందనాలు తెలియజేస్తూ, వందరోజుల విజయోత్సవ ప్రతిజ్ఞను వారితో చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రఘుపతి, ఏవో రవీందర్, ఆర్ఐ దీప, సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్, వార్డు అధికారులు, టీఎంసి కవిత, మెప్మా బృందం, బిల్ కలెక్టర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ



**చౌటుప్పల్, సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త):**

రాజధానిలోని ఎల్బీ స్టేడియంలో అక్టోబర్ 10వ తేదీ నుండి 13వ తేదీ వరకుగాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ స్వర్ణోత్సవాల సందర్భంగా బాపుబాట, గాంధీజీ లక్ష విగ్రహాల ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ట్రినిటీ హైస్కూల్ లో చౌటుప్పల్ మండల శాఖ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణోత్సవాల గోడ పత్రికను సంస్థల చైర్మన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ సుస్థిర విజ్ఞాన సదస్సు.. స్వదేశీ మేళా ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో కోటి స్వదేశీ మొక్కల పెంపకం, ఖాదీ, చేనేత వస్త్ర ప్రదర్శన, గాంధీజీ ఆచార్య వినోబాభావే సాహిత్యం పుస్తక, చిత్రాల ప్రదర్శన, ఎద్దు గానుగ ప్రదర్శన, యోగా, మల్కంబ్ ఆటలు ప్రత్యేక ఆకర్షణగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి సీఎం ఏ రేవంత్ రెడ్డి తోపాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, గాందేయవాదులను, పర్యావరణవేత్తలను ఆహ్వానించినట్లుగా ఆయన తెలిపారు. సమావేశంలో పలు అంశాలు చర్చించి ఎల్బీ స్టేడియం నందు జరిగే స్వర్ణోత్సవాలను విజయవంతం చేయడానికి కృషి చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించి, ప్రజలంతా ఈ మహోత్సవ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. గాంధీ తత్వాన్ని విశ్వవ్యాప్తం చేయడానికి నిర్వహించే కార్యక్రమానికి దాతలు ముందుకు రావాలన్నారు. మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే వి బి కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి, డాక్టర్ ఉజ్జిని మంజుల, పోలోజు శ్రీలత, ఉపాధ్యక్షురాలు బొబ్బిళ్ళ సంధ్య , వనం మమత, ఎం నీరజ, రూప్సీ రాణి, పోలోజు జయశ్రీ, అండాలు, సువర్ణ లక్ష్మి, రమ, అనుష, రాధిక తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ వార్త

## నాగారంను సందర్శించిన ఉత్తరప్రదేశ్ రాష్ట్ర సర్పంచులు

**చౌటుప్పల్, సెప్టెంబర్ 9(ప్రభాతవార్త):**



చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగారం గ్రామ పంచాయితీని మంగళవారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సర్పంచ్ ల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన హెల్త్ పంచాయతీకి సంబంధించి, మాతా శిశు ఆరోగ్యం సంబంధించి తీసుకుంటున్న కార్యక్రమాలపై ఆరా తీశారు. సర్పంచుల బృందానికి ఎంపీడీవో సందీప్ కుమార్, మెడికల్ ఆఫీసర్, ఐ సి డి ఎస్ అధికారులు అభివృద్ధి కార్యక్రమాల పట్ల సర్పంచులకు పూర్తిగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ డి ఆర్ డి ఎస్ సురేష్, డి ఎల్ పి ఓ నాయక్, ఎంపీఓ ఊట్కూరు అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు చింతల శ్రీకాంత్, విజయ్, జలంధర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

**త్రిపురారం. ప్రభాతవార్త:**

ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కున్ రెడ్డి విజయకుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజల్లో చైతన్య దీప్తిని వెలిగించి జీవితాంతం వారికోకగా బతికిన ప్రజా కవి కాలోజీ స్ఫూర్తితో అందరూ పని చేయాలన్నారు. జననం నీది పుట్టుక నీది… జీవితం ప్రజలదంటూ తాను నమ్మిన సిద్ధాంతాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన త్యాగదనులు కాళో జీ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్, పంచాయతీ కార్యదర్శి కోడి రెక్కరాజేందర్, జూనియర్ అసిస్టెంట్ సుజాత, టైపిస్టు ఆరిఫా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి ఆశయాలు సాధిస్తాం

**మిర్యాలగూడ. సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త):**

జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆశయాలను సాధిస్తామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి నాయక్, ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం పాటి శంకర్ లు అన్నారు. డివైఎఫ్ఐ.ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ అఖిలభారత మాజీ అధ్యక్షులు సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వాస్తవాలు వక్రీకరణలో అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆంధ్ర మహాసభ పేరిట పది లక్షల ఎకరాల భూములను పేదలకు పంచి ఇచ్చారని గుర్తు చేశారు. 4వేల గ్రామ స్వరాజ్యాలు ఏర్పాటు చేసి 4500 మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఆ చరిత్రను కొందరు మతం రంగు పూసి చిత్రీకరిస్తున్నారని విద్యార్థులు వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు ఈ నెల 9 నుంచి 17 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల్లో నాటి తెలంగాణ సాయుధ పోరాటం వక్రీకరణ పై సెమినార్లు నిర్వహిస్తున్నామని తెలిపారుఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మూడవత్ జగన్ నాయక్.కుర్ర సైదా నాయక్.గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు. డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను, రవి.జిల్లా కమిటీ సభ్యులు ధీరావత్ వీరన్న నాయక్, మోహన్.బన్నీ శంకర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## న్యాయవాది పై దాడిని ఖండిస్తూ కోర్టు ముందు న్యాయవాదుల నిరసన

**చౌటుప్పల్, సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త):**

సురేష్ బాబు పై కొంతమంది అరాచకులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ ఇచ్చిన పిలుపు మేరకు చౌటుప్పల్ కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల్య వెంకటాచలపతి ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట చలపతి మాట్లాడుతూ, వృత్తి పరంగా విధులు నిర్వహిస్తున్న న్యాయవాదిపై దాడి చేయడం అమానవీయమైనదని, దాడి చేసిన నేరస్తులను వెంటనే అరెస్టు చేసి కఠిన శిక్షలు విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే న్యాయవాద రక్షణ చట్టం అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు గత కొన్నేళ్లుగా పునరావృతం అవుతున్నప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం విచారకరం. న్యాయవాదులు చట్టపరమైన పరిధిలో కక్షి దారులకు అండగా నిలబడి న్యాయం సాధనలో పోరాటం చేస్తున్నారు. ఈ విషయం ప్రజలు కూడా అర్థం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాపోలు వేణు, ప్రధాన కార్యదర్శి పడమటి మైపాల్ రెడ్డి, కల్చరల్ సెక్రటరీ దేశగోని శ్రీశైలం, కార్యవర్గ సభ్యుడు ఎండి ఖయ్యూం పాషా, మాజీ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్, వాకిటి నరసింహారెడ్డి, న్యాయవాదులు తడక మోహన్, చామట్ల జంగయ్య, గంగదేవి రవీందర్, భరత్ చంద్ర, శ్రీకాంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో ఉచిత వైద్య శిబిరం

**తుంగతుర్తి . సెప్టెంబర్ 9(ప్రభాతవార్త):**

కొత్తగూడెంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిక్షయ్ సివిర్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు గ్రామంలో 230 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దీనితో పాటు కొంతమందికి ఎక్స్ రే కూడా తీశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహా సూచనలు పాటించాలని అన్నారు. వైద్యులు ఇచ్చిన మందులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎక్స్ రే తీయడం వలన ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు తెలుస్తాయని అన్నారు . వ్యాధి నిర్ధారణతో డాక్టర్లు సరి అయిన మందులను ఇవ్వగలుగుతారని వాటితో మన ఆరోగ్యం బాగుప డుతుందని అనా న్నరు .ఈ కార్య క్రమంలో డాక్టర్లు లింగమూర్తి ,మోనిక ,విజయ్ కుమార్ , హెచ్ ఈ ఓ రవికుమార్, సిబ్బంది సోమయ్య ,యాదగిరి, ఏఎన్ఎం లు నాగమణి,మణి

## నిత్యవసర సరుకులు పంపిణీ

**చౌటుప్పల్, సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త):**



పట్టణానికి చెందిన నిరుపేద శ్రీనివాసరావు కు భారత్ సేవ సహకార ఫోరం చైర్మన్ బసవరాజ్ శ్రీనివాస్, బి ఎస్ ఎస్ ఎఫ్ అడ్వైజర్ మూర్తి ల సూచన మేరకు భారత్ సేవా సహకార ఫోరం సభ్యులు బొబ్బిళ్ళ మురళి చేతుల మీదుగా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.

## మంత్రి వివేక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ చినుకని శివప్రసాద్

**చౌటుప్పల్, సెప్టెంబర్ 9(ప్రభాతవార్త):**



రాష్ట్ర కార్మిక, ఉపాధి కర్మాగారాల మంత్రి గడ్డం వివేక్ ని వారి నివాసంలో సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన చౌటుప్పల్ పట్టణ పరిశ్రమలలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కోరారు.సహస్ర ఫౌండేషన్ చేస్తున్న పలు సేవా కార్యక్రమాలు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ ని డాక్టర్ చినుకని శివప్రసాద్ ని అభినందించారు.అనంతరం హోమియో నివారణ ఔషదాలు వారికి అందించారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు గ్రహీత శ్రీపాది ఉపేందర్

పెన్ పహాడ్, సెప్టెంబర్ 9 ( ప్రభాత వార్త )

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెన్ పహాడ్ లో జీవశాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న శ్రీపాది ఉపేందర్ సూర్యాపేట జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. వీరి స్వస్థలం గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామం. 2006 డీఎస్సీ నల్గొండ జిల్లాలో నాలుగో ర్యాంకుతో నేరుగా స్కూల్ అసిస్టెంట్ గా ఎంపికైనారు. కరోనా సమయంలో విద్యార్థులకు వీడియో పాటల అందించడానికి విద్యాశాఖ ఏర్పాటుచేసిన డిసిఇబి సూర్యాపేట,డీఈఓ ఖమ్మం యూట్యూబ్ ఛానల్ ద్వారా అనేక వీడియో పాఠాలను బోధించి తన సేవలందించారు.తన మిత్రులతో కలిసి ఆశయా ఫౌండేషన్ ద్వారా సేవలందించారు. 2012లో మోతే మండల స్థాయిలో మండల ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైనారు 2019లో సైన్స్ ఫోరంల ద్వారా జిల్లా ఉత్తమ సైన్సు ఉపాధ్యాయునిగా ఎంపిక అయి జిల్లా అధికారులచే సన్మానించబడినారు. ఇన్ స్పైయిర్ ప్రాజెక్టుల రూపకల్పన లోను జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్స్ లోను తన విద్యార్థుల ద్వారా



ప్రాజెక్టులను ప్రదర్శించి అధికారుల ప్రశంసలు పొందారు. 2023 24 ఎస్ ఎస్ సి పరీక్షల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జీవశాస్త్రంలో 100!! ఫలితాలు తీసుకురావడం జరిగింది . డిసిఇబి సూర్యాపేట ఏర్పడ్డ దగ్గర నుంచి ప్రశ్నాపత్రాల రూపకల్పనలో కీలకపాత్ర పోషిస్తూ డి సి ఈ బి సూర్యాపేట వారికి రిసోర్స్ పర్సన్ గా సేవలందించడం జరుగుతుంది. వీరికి వృత్తి పట్ల ఉన్న నిబద్ధత అంకిత భావాన్ని పాఠశాలలకు వీరు చేస్తున్న సేవలను గుర్తించి జిల్లా విద్యాశాఖ వారు జీవశాస్త్రం సబ్జెక్టు విభాగంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేయడం పట్ల మండల విద్యాశాఖ పక్షాన మండల విద్యాధికారి నకిరేకంటి రవి మరియు పాఠశాల సిబ్బంది సంతోషం వ్యక్తం చేసి వీరికి అభినందనలు తెలియజేశారు.

## తెలుగు పదం నుంచే తెలంగాణ పదం జీవం పోసుకుంది

తిరుమలగిరి సెప్టెంబర్ 9 ప్రభాతవార్త.

తెలంగాణ పదం నుంచే తెలంగాణ పదం జీవం పోసుకొని ఎన్నో చారిత్రక ఆధారాలు ఉన్నాయని తెలుగు అధ్యాపకులు షేక్ చాంద్ మరియు ఇందిర అన్నారు. ప్రజాకవి పద్మ విభూషణ్ కాలోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకుని తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మంగళవారం తెలంగాణ భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి శాంతయ్య హాజరయ్యారు. కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. తెలుగు భాష అస్తిత్వం కోసం తెలంగాణ వైతాళికుడు కాళోజి నారాయణరావు తన రచనల ద్వారా ఎంతో శ్రమించారు అన్నారు. అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు.... ఏ పాటి వాడో చూడు. పెట్టుకునే టోపి కాదు... పెట్టిన టోపీ చూడు అంటూ తూటాల్లాంటి మాటలతో గుండెల్లో గుచ్చుకునే కాళోజి కవితల గురించి



ఎన్నిసార్లు చెప్పినా తక్కువే.. కాళోజీ ఒక కళాశాల. వాడుక భాషలోని మాధుర్యాన్ని చాటి చెప్పి అవినీతిని అక్షరాలతో బద్దలు కొట్టిన మహానుభావుడు కాలోజీ అన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు అవధానం నాటికలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వైస్ ప్రిన్సిపల్ క్రాంతి కిరణ్ రెడ్డి, జమీల బేగం, వనిత రెడ్డి, మోహన్, సంగీత, స్వాతి, ఇందిరా, ఎస్.కె చాంద్, సురేష్ కుమార్, భరత్ చారి, జగన్ నాయక్, యాకూబ్ పాషా, లక్ష్మయ్య, సుల్తానా బేగం, రాజు, ప్రభాకర్, వెంకటయ్య, జోసఫ్, యాకయ్య, శ్రీనివాస్, వీరమల్లు, చైతన్య, పద్మ, జ్ఞానేశ్వరి తదితర అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ భాషకు ప్రతీక కాళోజి

మోత్కూర్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

తెలంగాణ భాష యాసకు గౌరవాన్ని తెచ్చి ప్రతీకగా నిలిచిన కాళోజి తెలంగాణ ప్రజలకు ఆరాధ్యుడని ప్రజాభారతి అధ్యక్షుడు బోళ్ల హనుమంతు అన్నారు. ప్రజా కవి కాళోజి జయంతిని పురస్కరించుకొని ప్రజాభారతి సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ పుట్టుక నీది చావు నీది బతకంతా తెలంగాణది అని తెలంగాణ యాస ఆంధ్ర పాలకుల పాలనలో వెక్కిరింతకు గురైన సందర్భంలో తెలంగాణ యాస కు గుర్తింపు తెచ్చిన మహనీయుడని



పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బయ్యని వెంకటేశ్వర్లు కోశాధికారి వారాల యాదగిరి పూర్వ అధ్యక్షులు దేవినేని అరవింద రాయుడు తొర్ర ఉప్పలయ్య తొగిటి మనోహరాచారి గుమిడెల్లి వెంకన్న గాదె వెంకటేశ్వర్లు బయ్యని రాజు సజ్జనం మనోహర్ కూరెళ్ల యాకస్వామి దర్శనం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

### దరిపెల్లి ప్రవీణ్ కళాశాల చైర్మన్

భువనగిరి రూరల్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

:విజ్ఞాన్ వోకేషనల్ జూనియర్ కళాశాల స్వాగత వేడుకలను పట్టణ కేంద్రంలోని వైయస్సార్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ కళాశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు జిల్లాస్థాయి నుండి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి ఇష్టపడి చదివితే ఎంతటి కష్టమైన ఎదిరించి ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. కరస్పాండెంట్ మల్లికార్జున్ మాట్లాడుతూ విద్యార్థుల లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి చదువుపై దృష్టి పెట్టే విధంగా ప్రోత్సహించడమే తమ లక్ష ్యమని అన్నారు. ప్రిన్సిపాల్ బర్ల బిక్షం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే మా రికార్డులను మేమే బద్దలు కొడుతున్నామని ఒకేషనల్ విద్యలో విజ్ఞాన్ కి ఎవరూ సాటి రారని అన్నారు. ప్రత్యేక ఆహ్వానితులు పూర్వ విద్యార్థి సినీ నటుడు సురుపంగ గణేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వారి యొక్క లక్ష ్యసాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తూ అలరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ కొరటికంటి శ్రీధర్, వైస్ ప్రిన్సిపల్ నరసింహ అధ్యాపకులు, వెంకటేష్, చైతన్య వెంకటేశ్వర్లు నాన్ టీచింగ్ స్టాఫ్ కావ్య, ఉమా,విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే జి ఎస్ టి స్లాబులను తగ్గించిన మోడీ సర్కార్

మోత్కూర్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

ఎనమిదేళ్లుగా జిఎస్టి పన్నుల పేరుతో పేదప్రజల నడ్డివిరచి ఓటమి భయంతోనే మోడీ సర్కార్ జీఎస్టీ స్లాబులను తగ్గించిందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. మంగళవారం రోజున పార్టీ ముఖ్య నాయకులతో కలిసి మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ..... ఒకే దేశం ఒకే పన్ను నినాదంతో బీజేపీ నేతృత్వంలోని మోడీ ప్రభుత్వం 2017 జులై 1 నుండి జీఎస్టీ ని అర్భటంగా ప్రవేశపెట్టిందని, కాని అప్పటి నుండి ప్రతిపక్షాలు ప్రజలు వ్యతిరేకిస్తున్నా, ప్రభుత్వం పట్టించుకోకుండా పన్నుల మోతతో సామాన్య మధ్యతరగతి ప్రజలతో పాటు చిన్న మధ్యతరహా వ్యాపారులు నష్టపోయారని అన్నారు. దీనికితోడు కరోనా మహమ్మారీ పేదల కష్టాలను పెంచడమే కాక, అనేక చిరు మధ్యతరహా వ్యాపారాలు మూత పడ్డాయని, అంతేగాకుండా లక్షలాది మంది ఉద్యోగ ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని జరిగిన కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజలపై కనికరం చూపకుండా ముక్కుపిండి జీఎస్టీ ని ప్రజల నుండి వసూలు చేసిందని మండి పడ్డారు. అమెరికా భారతదేశం పై 25/ శాతం టారిఫ్ లను విధించడంతోపాటు రష్యా నుండి చమురుకొనుగోలు చేస్తున్నందుకు అదనంగా 25/ శాతం అపరాధ టారిఫ్ విధింపుతో 50/ శాతానికి పెరిగి టెక్స్ టైల్స్, డైమాండ్, మాన్యుప్యాక్చరింగ్ లాంటి రంగాలపై తీవ్ర ప్రభావం చూపడమే కాక, అనేక మంది ఇప్పటికే ఉద్యోగాలు కోల్పోయి విపరీతంగా పెరిగిన ఆర్థిక అసమానతలతో ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత కారణంగా మేల్కొన్న కేంద్ర సర్కార్, జరుగనున్న ఎన్నికల్లో ఓటమి భయంతోనే జిఎస్టి పన్నులను తగ్గించేందుకు పూనుకుందని, అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య ఉన్నారు.

## పుట్టుక నీది, చావు నీది, బ్రతుకంత దేశానిది అనే కవిత్వంతో,కాళోజి నారాయణరావు ప్రజలను మమేకం చేసారు.

సూర్యాపేట, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:



పుట్టుక నీది, చావు నీది, బ్రతుకంత దేశానిది అని, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తన కవిత్వంతో కాళోజి నారాయణరావు ప్రజలను మమేకం చేసారని జిల్లా పరిషత్ సీ ఈవో వి. వి అప్పారావుఅన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కాళోజి నారాయణ రావు 111 వ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . , కాళోజి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని సాంస్కృతిక పరంగా, భాషాపరంగా కాళోజీ పాత్ర ఎంతో ఉన్నదని, నిజాం వ్యతిరేక ఉద్యమంలో, యూనివర్సిటీ విద్యార్థులకు అనుకూలంగా అనేక పోరాటాలు చేశారని, స్వాతంత్ర ఉద్యమంలో సైతం కీలక పాత్ర పోషించారని, బూర్గుల రామకృష్ణారావు, జమలాపురం కేశవరావు, పీవీ నరసింహారావు వంటి నాయకులతో అనేక ఉద్యమాలు చేశారని, వారి ఆశయాలను నేరవేర్చేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి టి. నరసింహులు, డిపిఓ యాదగిరి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శంకర్ నాయక్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి దయానంద రాణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

రామన్నపేట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ను పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై డి. నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం తెల్లవారుజామున శోభనాద్రిపురం గ్రామ శివారులో ఉన్న మూసి వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు పోలీసు సిబ్బంది చే గస్తీ నిర్వహించగా నిదానపల్లి శివారులోని కూడలి రహదారి వద్ద ఇసుక లోడుతో వస్తున్న ట్రాక్టర్ ను అడ్డుకున్నారు. సంబంధిత శాఖ అనుమతులకు సంబంధించిన పత్రాలను చూపించమని అడగగా తన వద్ద ఎలాంటి అనుమతులు లేవని చెప్పడంతో పోలీసులు ట్రాక్టర్ డ్రైవర్ అయిన శోభనాద్రిపురం గ్రామానికి చెందిన గంగాధరి ఆంజనేయులు అతను ఇసుక లోడుతో నడుపుతున్న ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు, అతనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మండలంలో ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

## ఘనంగా కాళోజీ జయంతి ఉత్సవాలు

రామన్నపేట, సెప్టెంబర్ 9ప్రభాతవార్త



తి ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజా కవి కాళోజీ నారాయణరావు కలంతో తెలంగాణ కోసం ఏ విధంగా పోరాటం చేశారో, అలాగే కాళోజీ రచించిన "నా గొడవ" పుస్తకం లోని ఆయన జీవిత విశేషాలను పలువురు కొనియాడారు. మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, ఎంపీ ఓ రఫూఫ్ అలీ, ఎ పి ఓ వెంకన్న, సీనియర్ అసిస్టెంట్ కమలాకర్, అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ చంద్రముఖి జగదీష్, అధ్యాపకులు ప్రసూనాదేవి, నగేష్ పున్నారావు మాలె వెంకట్ రెడ్డి, మందడి వెంకట్ రెడ్డి, కిరణ్ ,నరసింహారావు, అశోక్, శ్రీకాంత్ ,ఉపేందర్ రావు, జనంపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కే. విజయ మాధవి, సి.హెచ్ మట్టారెడ్డి, జి.నరసింహ బాసరాజు, యాదగిరి కూరెళ్ళ భాస్కరాచారి ఆర్. శంకర్ టి.జాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# తీసుకున్న రుణాలు చెల్లించకపోతే పదవులు ఉస్టు




యాదాద్రి భువనగిరి జిల్లాలో 11 డైరెక్టర్ పోస్టులు,నాలుగు చైర్మన్ పోస్టులు ఖాళీలుతప్పుడు గణాంకాల సేకరణ పై దృష్టి సారించిన రాష్ట్ర సహకార శాన్యాయ పోరాటానికి సిద్ధమైన బాధితులురోజుకో మలుపు తిరుగుతున్న సహకార సంఘాల పొడిగింపుఅక్రమార్కుల మెడకు బిగిసిన ఉచ్చులు

**భువనగిరి, సెప్టెంబర్ ,09 ప్రభాతవార్త:**

సహకార సంఘాల్లో ఇటీవల పరిణామాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. రుణాలు తీసుకొని తిరిగి చెల్లించని డైరెక్టర్లు, చైర్మన్లపై రాష్ట్ర సహకార శాఖ కఠిన వైఖరిని అవలంబించింది. ఇప్పటికే యాదాద్రి భువనగిరి జిల్లాలో 11 డైరెక్టర్ పోస్టులు, 4 చైర్మన్ పోస్టులు ఖాళీ కావడంతో పెద్ద ఎత్తున రాజకీయ, పరిపాలనా చర్చలకు దారితీసింది. తప్పుడు గణాంకాల సేకరణపై దృష్టి...సహకార సంఘాల నిధుల వాడకంపై అనేక ఫిర్యాదులు రావడంతో రాష్ట్ర సహకార శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఖాతాల పరిశీలనలో తప్పుడు గణాంకాలు, బకాయిల వసూళ్లలో లోపాలు బయటపడినట్లు సమాచారం. రుణాలు తీసుకుని చెల్లించని డైరెక్టర్లు పదవిలో కొనసాగడానికి అర్హులు కాదని స్పష్టమైన సందేశం ఇవ్వడం జరిగింది. ఇదిలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో కొన్ని సహకార సంఘాల్లో పాలకవర్గ సభ్యులుగా ఎన్నికైన వ్యక్తులు తమ భూములను జిల్లా కోఆపరేటివ్ బ్యాంకుకు తాకట్టు పెట్టి లక్షల రూపాయలను దీర్ఘకాలిక రుణాలు పొంది ఏండ్ల తరబడి నుంచి తీసుకున్న రుణాలను చెల్లించకపోవడం కాకుండా మార్టి గేజ్ చేసిన భూములను దర్జాగా ఇతరులకు అమ్ముకున్న వివరాలను జిల్లా అధికారులకు వెళ్లకుండా క్షేత్రస్థాయిలో తయారుచేసిన నివేదికలను తప్పుదారి పట్టించారని సాక్షాత్తు రాష్ట్ర కో ఆపరేటివ్ కమిషనర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు వెళ్లడంతో అందుకు బాధ్యులైన అధికారుల మెడలకు ఉచ్చులు బిగిసే వాతావరణం కనిపిస్తుంది. ఇటీవల ఒక సహకార సంఘం పరిధిలో జిల్లా స్థాయి రిజిస్టార్ అధికారులు సదరు మార్ట్ గేజ్ చేసిన భూములు అమ్మిన భూముల్లో జెండాలు పాతెందుకు ఉపక్రమించిన రాజకీయ ఒత్తిళ్లతో ఆగిపోయారన్న ఫిర్యాదులపై రాష్ట్ర సహకార కమిషనర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఇప్పటికే ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని 107 సహకార సంఘాల్లో 27 సహకార సంఘాల్లో సహకార చట్ట నిబంధనలను విస్మరించారన్న ఆరోపణలు ఎదుర్కొంటూ ఇటీవల ప్రభుత్వం పొడిగించిన పర్సన్ ఇంచార్జి కమిటీలో చోటు దక్కలేదు. ఇందులో యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని నాలుగు సహకార సంఘాలకు పర్సన్ ఇంచార్జి కమిటీల పొడగింపుకు చోటు దక్కలేదు. తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించలేదని ఈ యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని యాదగిరిగుట్ట సొసైటీలో ఐదురికి ,గుండాల సొసైటీలో ఇద్దరికీ మరో సొసైటీలో ఒకరికి పర్సన్ ఇంఛార్జి కమిటీల పొడగంపులోచోటు దక్కలేదు.బాధితులు న్యాయ పోరాటానికి సిద్ధం..తమపై అన్యాయంగా చర్యలు తీసుకుంటున్నారని కొందరు మాజీ డైరెక్టర్లు ఆరోపిస్తున్నారు. వీరిలో కొందరు న్యాయపరమైన పోరాటానికి సన్నద్ధమవుతున్నట్లు తెలిసింది. ఏకపక్షంగా మమ్మల్ని పదవుల నుంచి తొలగించడం సరైనది కాదని వారు వాదిస్తున్నారు.చైర్మన్లు లేని సంఘాల్లో ప్రత్యేక అధికారులుచైర్మన్ లేకుండా ఉన్న సహకార సంఘాల్లో నిర్వాహక వ్యవస్థ దెబ్బతినకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించేందుకు సిద్ధమైంది. త్వరలో ఈ నియామకాలపై ఉత్తర్వులు వెలువడనున్నాయని అధికార వర్గాలు వెల్లడించాయి. నేడు అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశాలు లేకపోలేదు.అక్రమార్కులపై ఉచ్చు..గత కొంతకాలంగా సహకార సంఘాల నిర్వహణలో భాగంగా జరుగుతున్న అక్రమాలను అరికట్టేందుకు ఈ చర్యలు ఒక హెచ్చరికగా భావిస్తున్నారు. బకాయిలు చెల్లించని వారిపై కఠిన చర్యలు తప్పవని, నిధుల వాడకంలో అవకతవకలకు పాల్పడినవారిపై కూడా విచారణలు కొనసాగుతున్నాయని సమాచారం.

## డబుల్ రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించాలి

**అడ్డగూడూరు, సెప్టెంబర్ 09 ప్రభాతవార్త:**

మండల కేంద్రం మీదగా మానాయికుంట నుంచి చౌల్లరామారం వరకు డబుల్ రోడ్డు విస్తరణ పనులు తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కేంద్రంలో తెలంగాణ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ.. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు ప్రయాణించే ఈ ప్రధాన రోడ్డు మార్గం డబుల్ రోడ్డు విస్తరణ పనులు ఎందుకు ఆలస్యమవుతుందో స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలన్నారు. రోడ్డు గుంతలమయంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సొంత మండల ప్రజల సౌకర్యం కొరకు ఎమ్మెల్యే మందుల సామేలు చొరవ తీసుకోవాలన్నారు. తన ఎన్నికల్లో మండల కేంద్రం చుట్టూ ఉన్న గ్రామాలకు లింకు రోడ్లను మంజూరు



చేయిస్తారని హామీ ఇచ్చారన్నారు. నేటికీ ఎమ్మెల్యే లింకు రోడ్ల ఊసు ఎత్తడం లేదని ఆరోపించారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మాజీ మండల కార్యదర్శి వళ్ళంబట్ల శ్రీనివాసరావు, సీపీఎం లక్షీ మ్రదేవికాల్వ గ్రామ శాఖ కార్యదర్శి బండి నర్సింహా స్వామి, ఆకుల సోమల్లు, మామిడ్ల నర్సయ్య, నాగయ్య, భద్రయ్య, సతీష్, సోమయ్య, యాదగిరి, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది పై దాడిని ఖండిస్తూ కోర్టు ముందు న్యాయవాదుల నిరసన

**చౌటుప్పల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**


సురేష్ బాబు పై కొంతమంది అరాచకులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ ఇచ్చిన పిలుపు మేరకు చౌటుప్పల్ కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల్య వెంకటాచలపతి ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట చలపతి మాట్లాడుతూ, వృత్తి పరంగా విధులు నిర్వహిస్తున్న న్యాయవాదిపై దాడి చేయడం అమానవీయమైనదని, దాడి చేసిన నేరస్థులను వెంటనే అరెస్టు చేసి కఠిన శిక్షలు విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే న్యాయవాద రక్షణ చట్టం అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు గత కొన్నేళ్లుగా పునరావృతం అవుతున్నప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం విచారకరం. న్యాయవాదులు



చట్టపరమైన పరిధిలో కక్షి దారులకు అండగా నిలబడి న్యాయం సాధనలో పోరాటం చేస్తున్నారు. ఈ విషయం ప్రజలు కూడా అర్థం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రాపోలు వేణు, ప్రధాన కార్యదర్శి పడమటి మైపాల్ రెడ్డి, కల్చరల్ సెక్రటరీ దేశగోని శ్రీశైలం, కార్యవర్గ సభ్యుడు ఎండి ఖయ్యూం పాషా, మాజీ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్, వాకిటి నరసింహారెడ్డి, న్యాయవాదులు తడక మోహన్, చామట్ల జంగయ్య, గంగదేవి రవీందర్, భరత్ చంద్ర, శ్రీకాంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సుదర్శన హోమములు, పారాయణములు

**మేళ్లచెరువు సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**



స్థానిక శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం సుదర్శన హోమములు, పంచా మృత అభిషేకములు, సహస్రనామ అర్చనలు, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, మంగళ హారతులు, పలు పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసి యున్న శ్రీకోదండ రామాలయంలో హనుమా చాలీసా పారాయణములు, అర్చనలు, అభిషేకములు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్త నలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవా చార్యులు,బట్టర్ శేషు,సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహన కృష్ణమాచార్యులు,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్‌కుమా రాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలి

**మిర్యాలగూడ. సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**

మిర్యాలగూడ నియోజకవర్గం లో రైతుల సాగునీటి కష్టాలు తీర్చేందుకు వివిధ దశల్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను సర్ఫ్ ఫార్మే పూర్తి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )అన్నారు. మంగళవారం హైదరాబాదులోని ఎర్రమంజిల్ జల సౌదాలో ఉమ్మడి జిల్లా మంత్రులు సాగునీటి శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రోడ్లు!! భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలతో ఉమ్మడి జిల్లా సాగునీటి ప్రాజెక్టుల ప్రగతిపై జిల్లాశాసనసభ్యులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అతి ప్రధానమైన దున్నపోతుల గండి ఎత్తిపోతల పథకం పనులను వేగవంతం చేయాలని, అదేవిధంగా ఎన్ఎస్ పి కాలువ, వజీరాబాద్, ముల్క ల కాలవల మేజర్ల పరిధిలో గల మైనర్ కాలువలు, కాల్వ కట్టలు పలుచోట్ల ధ్వంసం అయ్యాయని వాటికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని సమావేశంలో మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రుల బృందం నీటిపారుదల శాఖ అధికారులకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు.

